సూర్య 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా



4

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 28, జనవరి 2026

## కొత్తగూడెం అభ్యర్థులో
# హై టెన్షన్



- కార్పొరేషన్ ఎన్నికలకు మోగిన ఎన్నికల నగారా ..
- కాంగ్రెస్ సిపిఐ పార్టీల మధ్య కుదరని పొత్తులు
- ఎవరికి వారు పార్టీ అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలిపేనా!
- కాంగ్రెస్ సిపిఐ పార్టీల మధ్య విస్తృతస్థాయి చర్చలు
- ఈ రెండు పార్టీల మధ్య నేటికైనా పొత్తులు కుదిరేనా!

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– అందరూ ఊహించిన విధంగానే కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల అధికారులు షెడ్యూల్ విడుదల చేశారు. మంగళవారం ఎన్నికల షెడ్యూల్ విడుదల వివరాలు ప్రకారం ఈనెల 28 నుంచి నామినేషన్ గడువు ప్రారంభం కానున్నాయి.

2 లో..

## దివ్యాంగుల సంక్షేమానికి
# 100 కోట్లు ఖర్చు చేశాం..



6 లో..

- రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు
- దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- మధిర నియోజకవర్గ పరిధిలో దివ్యాశీగులకు రిట్రోఫిటెడ్ మోటారు వాహనాల పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం





మధిర, సూర్య మేజర్ న్యూస్. దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వం పదేళ్ళలో చేయలేని పనులని, ఈ ప్రభుత్వం రెండేళ్లలోనే చేసిందని, అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు.

## ప్రశాంత, పచ్చని,
# ప్రగతిశీల నగరంగా ఖమ్మం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రోడ్ల విస్తరణతోనే సుందర నగరం
- నగరంలోని 36వ డివిజన్ లో రజక భవన్ నిర్మాణానికి శంఖుస్థాపన, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవం చేసిన మంత్రి తుమ్మల





2 లో..

ఖమ్మం, సూర్య బ్యూరో జనవరి – 27 ప్రశాంత, పచ్చని, ప్రగతిశీల నగరంగా ఖమ్మం రూపకల్పనకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

## ప్రకృతి వడిలో ఐ.టి.డి.ఎ.పి.ఓ విహారం

తుమ్మలచెరువుకు ఐఏఎస్ అధికారి బి. రాహుల్ .

పర్యాటక అభివృద్ధితో గిరిజన జీవనానికి కొత్త దిశ : ఐటీడీఏ పీవో

2 లో..



## ఇసుక అక్రమ రవాణా జరిగితే కఠిన చర్యలు



2 లో..

మన ఇసుక -- మన వాహనం ద్వారా ఆన్లైన్ బుకింగ్ తప్పనిసరి తహసిల్దార్ మణిదర్ హెచ్చరిక

# పారదర్శకంగా మునిసిపల్ ఎన్నికల నిర్వహణ.. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**మునిసిపల్ ఎన్నికల నిర్వహణపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్**




**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్.** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల పారదర్శక నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పిఓ లు, ఎపిఓ లు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో 5 మునిసిపాలిటీలు ఏదులాపురం, కల్లూరు, మధిర, వైరా, సత్తుపల్లి పరిధిలో 117 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, డిపిఓ రాంబాబు, ఆర్టిఓ జగదీష్, డిసిఓ గంగాధర్, మునిసిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత, పచ్చని, ప్రగతిశీల నగరంగా ఖమ్మం









మంగళవారం స్థానిక 36వ డివిజన్ లో 63 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రజక భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన, రూ. 2.43 కోట్ల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి మంత్రివర్యులు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేస్తున్నట్టు తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్స్, సిబ్బందిని పెంచి, 12 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజారోగ్యం కోసం పట్టణ పీ.హెచ్.సీ. ల ఏర్పాటు చేశామన్నారు. పట్టణ పి.హెచ్.సి. లతో జిల్లా కేంద్ర ఆసుపత్రికి లోడ్ తగ్గుతుందని అన్నారు. ఆరోగ్య కేంద్ర సేవలు పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే మధ్య తరగతి, పేద వారికి ఉపయోగం కలుగుతుందని అన్నారు.

కోట్ల రూపాయలు ఉన్నా రహదారులు ఇరుకుగా ఉంటే ఏమి ఉపయోగం లేదని, జనాభాకు తగ్గట్టు రహదారుల విస్తరణ చేస్తే, వ్యాపారం బాగా ఉంటుందని, విలువ పెరుగుతుందని, నగరం అందంగా తయారవుతుందని తెలిపారు. రోడ్ల విస్తరణతోనే మీ ఆస్తులకు విలువ ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని మంత్రి అన్నారు. కస్బా బజార్ విస్తరణతో బ్రాండెడ్ షో రూమ్ లు వచ్చాయని తెలిపారు. చుట్టుపక్కల జిల్లాల వారు ఖమ్మం లో నివసించేలా మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. విస్తరణలో కోల్పోయిన వారికి అన్ని విధాలా న్యాయం చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో అన్ని కులాలు, వర్గాల వారు సామరస్య జీవనం ఉండేలా ఖమ్మం నగరాభివృద్ధి చేయాలని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా జరిగితే కఠిన చర్యలు

అశ్వాపురం, సూర్య ( మేజర్ న్యూస్ )

మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజల అవసరాల కోసం ఇసుక సరఫరా పూర్తిగా ప్రభుత్వ ఆన్లైన్ విధానంలోనే జరగాలని తహసిల్దార్ మణిధర్ మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో స్పష్టం చేశారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాల కోసం ప్రభుత్వ ఆన్లైన్ పోర్టల్?లో తప్పనిసరిగా ఇసుక బుక్ చేసుకోవాలని తెలిపారు.ఎటువంటి అనుమతులు లేకుండా గోదావరి పరివాహక ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమించిన లారీలు, ట్రాక్టర్లు, వాటి యజమానులు, డ్రైవర్లపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఆన్లైన్ బుకింగ్ చేసిన ఇసుకను సంబంధిత రీచ్?ల నుంచి మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు. అక్రమంగా ఇసుక తోలకం జరిపితే ఎలాంటి మినహాయింపులు ఉండవని, చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ స్పష్టం చేశారు.

# కొత్తగూడెం అభ్యర్థుల్లో హై టేన్షన్...

అయినా ప్రధానంగా కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య ఎన్నికల పొత్తు ఉంటుందని మొదటి నుంచి ఆ రెండు పార్టీల నాయకులు, ఎన్నికల బరిలో నిలవనున్న ఆశావాహులు, కార్యకర్తలు, ఇంకా ఎదురు చూస్తూనే ఉన్నారు. పొత్తుల కోసం ఆ రెండు పార్టీలు ఎదురు చూస్తుండగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ అభ్యర్థులు ప్రచార కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నారు. ఇప్పటికే ఆ పార్టీ అభ్యర్థులు హాయ్ అవార్డుల్లో గడపగడపకు తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న కరపత్రాలను ఓటర్లకు అందిస్తూ రాష్ట్రానికి మరోసారి కెసిఆర్ ను ముఖ్యమంత్రిని చేయడం ద్వారానే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని ప్రచారాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా భారతీయ జనతా పార్టీ కూడా కార్పొరేషన్ లోని 60 డివిజన్లో తమ అభ్యర్థులను ఎన్నికల బరి లో దింపేందుకు గత నాలుగు రోజులుగా ఆ పార్టీ నాయకులు కసరత్తు చేస్తున్నారు. నాయకులు కొంతమంది తమకు అనుకూలంగా ఉన్న అభ్యర్థులను మంగళవారం ప్రత్యేకంగా ఫోన్లు చేసి మీ డివిజన్లో మీరు పోటీ చేయండి అంటూ సమాచారాలు అందిస్తున్నట్లు తెలుస్తోంది ఇప్పటికే పాల్వంచలోని ఐదు ఆరు డివిజన్లో అభ్యర్థులకు క్లియర్ చేసినట్లుగా ఆ పార్టీ నాయకులు గుసగుసలాడుకోవడం వినిపిస్తోంది. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలు జరుగవు అంటూ ఊహ లోకంలో ఉన్న కొంతమందికి రాష్ట్ర ఎన్నికల అధికారులు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడంతో వారి ఆలోచనలకు గండి పడినట్లు అయింది.

# ప్రకృతి వడిలో ఐ.టి.డి.ఎ.పి.ఓ విహారం.



అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్. మండల పరిధిలో తుమ్మలచెరువు పర్యట కేంద్రాన్ని మంగళవారం సాయంత్రం భద్రాచలం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి రాహుల్ కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలనకు మానవీయ స్పర్శను జోడిస్తూ, అభివృద్ధిని ప్రకృతి ఒడిలోకి తీసుకెళ్లే దిశగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన అన్నారు.ప్రకృతి అందాలు, ప్రశాంత వాతావరణం కలగలిసిన తుమ్మలచెరువులో జరుగుతున్న కార్యకలాపాలను పివో రాహుల్ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బోటింగ్ నిర్వహిస్తున్న డ్వాక్రా మహిళలతో ప్రత్యేకంగా మాట్లాడి, వారి ఉపాధి విధానాలు, నిర్వహణ అనుభవాలు, ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా వివరాలు తెలుసుకున్నారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు సాధిస్తున్న ఆర్థిక స్థిరత్వం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం పీవో రాహుల్ స్వయంగా బోటులో ప్రయాణిస్తూ తుమ్మలచెరువు పరిసర ప్రాంతాల సహజ సౌందర్యాన్ని ఆస్వాదించారు. ఇలాంటి ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కలిగిన ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే, సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు.తుమ్మలచెరువును ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తే స్థానిక గిరిజనులకు, యువతకు ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని, ముఖ్యంగా డ్వాక్రా మహిళలకు స్థిర ఆదాయం లభిస్తుందని పీవో రాహుల్ స్పష్టం చేశారు. ఈ ప్రాంతం అశ్వాపురం మండలానికే కాకుండా భద్రాచలం ఐటీడీఏ పరిధికి ఒక విశిష్ట పర్యాటక గుర్తింపుగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మొండికుంట గ్రామ సర్పంచ్ మరి సంధ్యారాణి, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి జి పి ఓ లు వరలక్ష్మి, చంటి తదితరలు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 28, జనవరి 2026

# ఈరోజు నుండే నామినేషన్లు



**అశ్వరావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్ ) –** తెలంగాణ ఎన్నికల సంఘం ఆదేశానుసారం 116 మున్సిపాలిటీలకు ఏడు కార్పొరేషన్లకు అధికారికంగా నోటిఫికేషన్ వెలువడింది దానిలో భాగంగా అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికల హడావిడి మొదలైంది. దీనిలో భాగంగా28 నుండి 30 తారీఖు వరకు నామినేషన్ల ప్రక్రియ పూర్తి అవుతుందని కమిషన్ నుండి ఆదేశాలు వెలవడ్డాయి. ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు, ఫిబ్రవరి13వ తారీఖున కౌంటింగ్ నిర్వహించబడుతున్నట్లుగా తెలియపరిచారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా అశ్వరావుపేట మున్సిపాలిటీ 22 వార్డులకు గాను ఎన్నికలు జరగనున్నాయి.

**– మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగమైన అధికారులు ఇలా**

ఐదుగురు జోనల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ రెండు బృందాలు,నాలుగు ఎస్ఎస్టీ టీమ్స్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ 2, మార్షల్ ట్రైనర్స్ 2, పోలింగ్ స్టేషన్లు 35, గా సిబ్బంది మరియు ఆర్వోలు ఉంటారు. వీరు వినియోగించడానికి పది బస్సులు 8 కార్లు సిద్ధం చేసినట్టు మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు తెలియజేశారు. అదేవిధంగా ఇప్పటికే పోలింగ్ బ్యాలెట్ పేపర్స్, బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉన్నాయని, బ్యాలెట్ బాక్సులు 85 ఉన్నాయని, అగ్రికల్చర్ కాలేజీలో వీటిని భద్రపరిచారని, కౌంటింగ్ అనంతరం అగ్రికల్చర్ కాలేజీలోనే స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేశారని 13 వ తారీకున కౌంటింగ్ కూడా అగ్రికల్చర్ కాలేజీలోనే ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు. నామినేషన్ కేంద్రాల వివరాలు ఇలాలిమున్సిపల్ ఆఫీస్ ఓల్డ్ బిల్డింగ్ రూమ్ నెంబర్ వన్ లో ఒకటి,రెండు,మూడు వార్డుల అభ్యర్థులు, రూమ్ నెంబర్ రెండులో నాలుగు,ఐదు వార్డులకు చెందిన అభ్యర్థులు, మున్సిపల్ ఆఫీస్ నూతన భవనంలో ఆరు,ఏడు వార్డులకు చెందిన అభ్యర్థులు, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీస్ లో ఎంపీ ఓ రూమ్ నందు ఎనిమిది,తొమ్మిది వార్డుకు చెందిన అభ్యర్థులు, స్టాఫ్ రూమ్ లో పదమూడు,పద్నాలుగు వార్డుకు చెందిన అభ్యర్థులు, మీటింగ్ హాల్ నందు పదిహేను,పదహారు,పద్దెనిమిది వార్డులకు చెందిన అభ్యర్థులు, మిషన్ భగీరథ ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ నందు రూమ్ నెంబర్ 1 లో పది,పదకొండు వార్డుకు సంబంధించిన అభ్యర్థులు, రూమ్ నెంబర్ 2 లో పన్నెండు,పదిహేడు, రూమ్ నెంబర్ 3 లో పంతొమ్మిది,ఇరవై, రూమ్ నంబర్ 4 లో ఇరవై ఒకటి,ఇరవై రెండు వార్డులకు చెందిన అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు తెలియపరిచారు

# మినీ మేడారం జాతరకు రెండు రోజులు పబ్లిక్ హాలిడే ప్రకటించాలి

**– ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి జేఏసీ పిలుపు**



ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్ )–మినీ మేడారం జాతర సందర్భంగా రెండు రోజులు ప్రభుత్వ పబ్లిక్ హాలిడేగా ప్రకటించాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యచరణ సమితి జేఏసీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆళ్ళపల్లి మండల కేంద్రంలోని ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యచరణ సమితి సమావేశం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్ అధ్యక్షతన వహించగా ఏటిఏ రాష్ట్ర కార్యదర్శి ముడిగ సమ్మయ్య,టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దైవాలైన శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర మేడారంలో నిర్వహించబడటం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక గా నిలిచిన చారిత్రక ఘట్టం. ప్రతిరెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ ఆసియా ఖండంలో ప్రసిద్ధిచెందిన జాతరకు దేశం నలుమూలల నుండి కోట్లాదిమంది భక్తులు తరలి వస్తున్నారు. ఈ మహా జాతర గిరిజన ఆత్మగౌరవానికి, తెలంగాణ ప్రజల విశ్వాసానికి ప్రతిరూపంగా నిలుస్తున్నప్పటికీజాతర రోజుల్లో ప్రభుత్వ పబ్లిక్ హాలిడే ప్రకటించకపోవడం పట్ల ఉద్యోగ,ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ పవిత్ర జాతరకు పాల్గొనలేని పరిస్థితి ఏర్పడుతోంది.కావున మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహించే ముఖ్యమైన 29,30 తేదీలో( రెండు రోజులకు ) ప్రభుత్వ పబ్లిక్ హాలిడే ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జెఏసి ) ఆళ్లపల్లి మండల శాఖ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమరం శాంతారావు, పిఆర్ టియు మండల అధ్యక్షులు ధనసరి మోహన్ బాబు, టిజిటిటిఎఫ్ మండల అధ్యక్షులు ఇస్లావత్ నరేష్, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు అగ్గి రామకృష్ణ, శ్రీనివాసరావు, ధారబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# టీయుడబ్ల్యుజే పోరాట ఫలితమే జీవో మార్పు

**– జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్**
**– అక్రిడిటేషన్ల సవరణ జీవోపై టీయూడబ్ల్యూజె హర్షం**





**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )–**జర్నలిస్టులను విభజించేలా అక్రిడిటేషన్ కార్డుల విషయంలో గతంలో తీసుకొచ్చిన జీవోపై ప్రభుత్వం వెనక్కి తగ్గిందని టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్, కార్యదర్శి మహమ్మద్ షఫీ, టెంజు అధ్యక్షులు వట్టి కొండ రవిలు తెలిపారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్లో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల కొత్త అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం 252 జీవోను విడుదల చేసిన విషయం తెలిసిందేనన్నారు. అయితే ఈ జీవో వల్ల జర్నలిస్టులకు నష్టం జరుగుతుందని భావించి మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ పిలుపు మేరకు పాత్రికేయులు నష్టం జరిగే జీవోపై భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. పోరాట ఫలితంగానే జీవో సవరణ చేసి డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తామని సవరణ జీవోలో ప్రభుత్వం పేర్కొందని వివరించారు.డెస్క్ జర్నలిస్టులకు జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల్లో తప్పనిసరిగా మహిళలకు 33శాతం జారీ చేయాలని ప్రభుత్వం పేర్కొందని చెప్పారు. అయితే డెస్క్ జర్నలిస్ట్ లకు ఎన్ని కార్డులు ఇస్తారనే విషయంలో స్పష్టత ఇవ్వాలని కోరారు. యూనిట్ ఉన్న జిల్లాలకు కాకుండా అన్ని జిల్లాలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్డుల సంఖ్య తగ్గించకుండా గతంలో మాదిరిగా అర్హులందరికీ అక్రిడిటేషన్ మంజూరు చేయాలని కోరారు. జీవో మారడం టియుడబ్ల్యూజే సాధించిన విజయంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాగితపు వెంకటేశ్వర్లు ,సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్ రెడ్డి ,గౌరవ అధ్యక్షులు మోటమర్రి రామకృష్ణ ,ప్రచార కార్యదర్శి చింతల చిరంజీవి రాష్ట్ర నాయకులు కృష్ణ గోవింద్ , జిల్లా కమిటీ కృష్ణంరాజు, సీమకుర్తి రామకృష్ణ ,శ్యాం ,సర్వేశ్ ,శ్రీకాంత్ గాలి ,శిరసాని శ్రీకాంత్ ,నాగరాజు ఉప్పల ,ప్రకాష్ ,సూర్య ,శ్వేత ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడో వార్డు కాంగ్రెస్ టికెట్ ఎవరికొచ్చినా పని చేస్తా

**– మంత్రి పొంగులేటి ఆదేశాలను గౌరవిస్తా**
**–జిల్లా కాంగ్రెస్ మైనారిటీ కార్యదర్శి ఇబ్రహీం**



ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్) –మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నానని, అధిష్టాన వర్గం ఆదేశానుసారం పోటీ చేయమంటే చేస్తానని, లేకుంటే పార్టీ నిర్ణయించిన అభ్యర్థి తరపున ప్రచారం నిర్వహించి గెలిపిస్తానని జిల్లా మైనారిటీ విభాగం కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం అన్నారు. గత పది రోజులుగా వార్డులోని ఓటర్లందరినీ కలుస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏడవ వార్డులో తాను ఆశావాహిని అయినప్పటికీ మంత్రి పొంగులేటి ఆదేశాలను గౌరవిస్తానని, ఇటీవల ఆయనను కలవగా పార్టీలో తనకు సముచిత స్థానాన్ని కల్పిస్తానని చెప్పారని అన్నారు. గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేస్తున్నానని, ఇకముందు కూడా అదేవిధంగా పనిచేస్తానని, తన ముందు వందల సంఖ్యలో ముఖ్య కార్యకర్తలు పార్టీ మారినప్పటికీ జెండా పట్టుకుని పోరాడుతూనే ఉన్నానని అన్నారు. తనను మంత్రి పొంగులేటి అర్థం చేసుకున్నారని, అందుకే తనకు గట్టి భరోసా ఇచ్చారని అన్నారు.

## ఇల్లందు ఏరియాలో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్స్ ట్రేడ్ టెస్టులు

**– నిర్వహించిన వీటీసి మేనేజర్ మహేష్, డివైజిఎం నాగరాజు నాయక్**



ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్) –ఇల్లందు ఏరియా వర్క్ షాప్ నందు సంవత్సర కాలం ఫిట్టర్, ఎలక్ట్రీషియన్స్ అప్రంటిస్ పొందిన వారికి మంగళవారం నాడు వీటీసి మేనేజర్ మహేష్, వర్క్ షాప్ డివైజిఎం నాగరాజు నాయక్ లు పరీక్షలు నిర్వహించారు. అభ్యర్థులనుద్దేశించి వారు మాట్లాడుతూ సంవత్సరంగా నేర్చుకున్న నైపుణ్యాన్ని భవిష్యత్తు లో వివిధ ప్రభుత్వ రంగంలో నిర్వహించె ప్రవేశ పరీక్ష లలో రానించాలని, సింగరేణి పెరు నిలబెట్టాలని సూచించారు. అభ్యర్థుల పరిక్షను ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో ఎస్ఈ కల్వోటియా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవేందర్ నాయక్,సీనియర్ ఫోర్మేన్ పి యుగేందర్, విజయ్ ప్రసాద్ ,సీనియర్ టెక్నిషియన్లు ఎండి నజీర్ అహ్మద్, విష్ణువర్ధన్,జమీల్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఉద్యోగికి ఘన సన్మానం

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని జూనియర్ అసిస్టెంట్ ను మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయులు ఘన సన్మానం చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ చేతులు మీదగా ఉత్తమ మినిస్ట్రియల్ ఉద్యోగిగా షేక్ మీరా సాహెబ్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు ఆయనకు శాలువ కప్పి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. నిబద్ధతతో విధి నిర్వహణ చేసిన ప్రతి ఉద్యోగి కి మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గుత్తెన శంకర మహదేవన్ ఉపాధ్యాయులు సునంద రెడ్డి, శాంత కుమారి, రాజ్యలక్ష్మి బి వెంకటేశ్వరరావు, బాలు, వసంత, ప్రమీలరాణి, సుశీల, పద్మ, మోతిలాల్, జయరాం, ప్రసాద్, శ్రీనివాసరావు, శిరీష, ఖాసిం, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జెండా ఎగురవేసిన ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ**



కొత్తగూడెం సింగరేణి, సూర్య( మేజర్ )= తెలంగాణ బొగ్గు కార్మిక సంఘం ( టీబీజీకేఎస్ ) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సింగరేణి బొగ్గు గని కార్మికుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో ఏరియాలోని గనులు, అన్ని డిపార్ట్మెంట్ ల వద్ద యూనియన్ కార్యాలయాల వద్ద ఘనంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రతి ప్రాంతంలోనూ, టీబీజీకేఎస్ కార్యాలయాల వద్ద టీబీజీకేఎస్ పథకాన్ని ఆవిష్కరించారు. రామవరం లోని టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయము, వీకే సి ఏం ఓపెన్ కాస్ట్, పీవీకే ల లో జెండా యూనియన్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2003 జనవరి 27వ తేదీన టీబీజీకేఎస్ సంఘం ప్రొఫెసర్ జయశంకర్, కొప్పుల ఈశ్వర్ చేతులమీదుగా ప్రారంభించబడిందని, 23వ జన్మదిన వేడుకలను చేసుకోవడం జరుగుతుందని అన్నారు.సింగరేణిలో జాతీయ సంఘాలను కాదని టీబీజీకేఎస్ ను కార్మికులు తమ గుండెలకు హత్తుకున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నో కొత్త హక్కులు తీసుకురావడంతో పాటు జాతీయ సంఘాలు పోగొట్టిన కారుణ్య నియామకలను తీసుకురావడం జరిగిందన్నారు. దాని ద్వారా 17,000 వేల ఉద్యోగాలు కార్మికుల పిల్లలు చేస్తున్నారని అన్నారు. టీబీజీకేఎస్ కోరిక మేరకు కెసిఆర్ సింగరేణిలో కార్మికులకు ఎనలేని హక్కులు అందించడం జరిగిందని,ముఖ్యంగా తెలంగాణ ఇంక్రిమెంటు ,ఉచిత విద్యుత్తు, తల్లిదండ్రులకు కార్పొరేట్ ఉచిత వైద్యం లాంటి ఎన్నో సౌకర్యాలు అందించామన్నారు.గత రెండు సంవత్సరాలుగా సింగరేణిలో ఉన్న సంఘాలు సింగరేణి యాజమాన్యంతో కుమ్మక్కై కార్మికులను ఇబ్బంది పెడుతున్నాయని వ్యాఖ్యానించారు.గెలిచిన యూనియన్స్, ప్రభుత్వం సింగరేణి ని రేవంత్ రెడ్డి భావమరిది కి దోసి పెడుతుంటే సోద్యం చూస్తున్నాయి అని వ్యాఖ్యానించారు. త్వరలో జరగనున్న సింగరేణి ఎన్నికలలో టీబీజీకేఎస్ ఘన విజయం సాధించి మరొక్కసారి సింగరేణి కార్మికుల హక్కుల సాధన తోపాటు ఆత్మ గౌరవాన్ని రక్షిస్తుందని పేర్కొన్నారు. గులాబీ జెండాకు తెలంగాణ అభివృద్ధి ప్రజల అభివృద్ధి ముఖ్యం అని వివరించారు. ఇది మన జెండా తెలంగాణ జెండా అని దీనిని ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్మికులందరికీ స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బోరింగ్ శంకర్ సెంట్రల్ కమిటీ మెంబర్ కాగితపు విజయ్ కుమార్, అరుణ్ ఫిట్ సెక్రటరీలు రాజకుమార్, వెంకటేశ్వర్లు, సంతోష్,ఆంజనేయులు,రాజేష్,సుధాకర్,అనుదీప్, బాలాజీ, అశోక్,కోటేశ్వరరావు, ప్రకాష్, పాల్గొన్నారు.

# మానవ- వన్యప్రాణి సంఘర్షణ అంశం పై వర్క్ షాప్




కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పరిధిలోని ఐడిఓసి మీటింగ్ హాల్ లో మంగళవారం మానవ- వన్యప్రాణి సంఘర్షణ అంశంపై ఒక రోజు వర్క్ షాప్ ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అటవీ అధికారి గున్నాల కిష్ట గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అటవీ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న గ్రామాల్లో మానవులు, వన్యప్రాణుల మధ్య పెరుగుతున్న సంఘర్షణలకు గల కారణాలు, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలు, ప్రజల భద్రతతో పాటు వన్యప్రాణుల సంరక్షణకు అనుసరించవలసిన మార్గదర్శకాలు, తక్షణ స్పందన వ్యవస్థ, వివిధ శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.ప్రజల్లో అవగాహన పెంపొందించడం, అటవీ- గ్రామ సమీప ప్రాంతాల్లో నివారణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా మానవ వన్యప్రాణి సంఘర్షణలను తగ్గించవచ్చని వక్తలు సూచించారు. ఈ దిశగా అటవీ శాఖతో పాటు రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం వుందని స్పష్టం చేసారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ పాల్వంచ, జిల్లా పంచాయతీరాజ్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, సూపరింటెండింగ్ ఇంజనీర్, టిఎస్ఎన్పిడిసిఎల్, అటవీ మండలాధికారులు, ఎన్జిఓస్, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట మున్సిపల్ పోరుకు 'నగారా'

**- 22 వార్డులకు 35 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు**
**- మొత్తం ఓటర్లు 16,850.. మహిళా ఓటర్లదే ఆధిక్యం**
**- నేటి నుంచే నామినేషన్ల స్వీకరణ**

**అశ్వారావుపేట, ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ )-** అశ్వారావుపేట మున్సిపాలిటీకి సంబంధించి ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. 22 వార్డుల పరిధిలో ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు 35 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. మొత్తం 16,850 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు (పురుషులు: 8,085, మహిళలు: 8,761, ఇతరులు: 4). వార్డుల రిజర్వేషన్లు ఉ ఓటర్ల వివరాలు:మొత్తం 22 వార్డులలో మహిళలకు 11 వార్డులు కేటాయించారు. విభజన ఇలా ఉంది: ఎస్టీ: 3, ఎస్సీ: 4, బీసీ: 4, జనరల్ (మహిళ): 6, అన్?రిజర్వ్డ్: 5.

- వార్డుల వారీగా ఓటర్లు - రిజర్వేషన్ ప్రాంతాలు

వార్డు 1 లో 777 ఓట్లు ఉండగా బీసీ (జనరల్) కేటాయించారు. ఇందులో వడ్డెర బజార్, మద్దిరావమ్మ గుడి రోడ్, చింతల బజారు ప్రాంతాలు ఉన్నాయి. వార్డు 2 లో 731 ఓట్లు ఉండగా ఎస్సీ (మహిళ) కు కేటాయించారు. ఇది దొంతికుంట ప్రాంతాన్ని కవర్ చేస్తుంది. వార్డు 3 లో 775 ఓట్లు ఉండగా బీసీ (జనరల్) కు కేటాయించారు. ఇందులో గొంతెమ్మ బజారు, చిన్నం శెట్టి బజారు, పాపిడిగూడెం రోడ్ ఉన్నాయి. వార్డు 4 లో 679 ఓట్లు ఉండగా బీసీ (మహిళ) కు కేటాయించారు. ఇందులో శివయ్య గారి బజారు, కన్యకా పరమేశ్వరి గుడి రోడ్ ప్రాంతాలు వస్తాయి. వార్డు 5 లో 724 ఓట్లు ఉండగా బీసీ (మహిళ) కు కేటాయించారు. ఇందులో క్రాంతి ట్రాన్స్పోర్ట్ ఏరియా, ముస్లిం బజారు, జల్లిపల్లి బజారు ఉన్నాయి.

**- వార్డు 6 నుండి 10 వరకు**

వార్డు 6 లో 720 ఓట్లు ఉండగా జనరల్ (మహిళ) కు కేటాయించారు. ఇందులో వెలమ వారి బజారు, కోనేరు బజారు ఉన్నాయి. వార్డు 7 లో 657 ఓట్లు ఉండగా ఎస్సీ (జనరల్) కు కేటాయించారు. ఇందులో పేటమాలపల్లి పాత/కొత్త ఊరు, గెస్ట్ హౌస్ బజారు ఉన్నాయి. వార్డు 8 లో 855 ఓట్లు ఉండగా జనరల్ (మహిళ) కు కేటాయించారు. ఇందులో పోస్ట్ ఆఫీస్ రోడ్, అటెండర్ కాలనీ ప్రాంతాలు ఉన్నాయి. వార్డు 9 లో 851 ఓట్లు ఉండగా ఎస్టీ (జనరల్) కు కేటాయించారు. ఇందులో మెరుపు కాలనీ, నందమూరి కాలనీ, జలగం నగర్ ఉన్నాయి. వార్డు 10 లో 820 ఓట్లు ఉండగా ఇది జనరల్ కేటగిరీకి ఇచ్చారు. ఇందులో ఏఎస్ఆర్ నగర్, బీసీ కాలనీ నార్త్ సైడ్ ఉన్నాయి.

**- వార్డు 11 నుండి 15 వరకు**

వార్డు 11 లో 780 ఓట్లు ఉండగా జనరల్ కేటగిరీకి ఇచ్చారు. ఇందులో ఫైర్ కాలనీ, మోడల్ కాలనీ ఉన్నాయి. వార్డు 12 లో 732 ఓట్లు ఉండగా ఎస్టీ (మహిళ) కు కేటాయించారు. ఇందులో ఆటో నగర్, వికలాంగుల కాలనీ, పోకల బజారు ఉన్నాయి. వార్డు 13 లో 779 ఓట్లు ఉండగా జనరల్ కేటగిరీకి ఇచ్చారు. ఇందులో గుర్రాల చెరువు, మారుతీ నగర్ ప్రాంతాలు ఉన్నాయి. వార్డు 14 లో 743 ఓట్లు ఉండగా ఎస్టీ (జనరల్) కు కేటాయించారు. ఇందులో తిరుమల నగర్, బీసీఎం రోడ్, గుర్రాల చెరువు రోడ్ ఉన్నాయి. వార్డు 15 లో 703 ఓట్లు ఉండగా జనరల్ (మహిళ) కు కేటాయించారు. ఇందులో గాంధీ బొమ్మ సెంటర్, దీవానం బజారు, గౌడ బజారు ఉన్నాయి.

**- వార్డు 16 నుండి 22 వరకు**

వార్డు 16 లో 810 ఓట్లు ఉండగా జనరల్ (మహిళ) కు కేటాయించారు. ఇందులో దండాబత్తుల బజారు, మైనారిటీ కాలేజీ ఏరియా ఉన్నాయి. వార్డు 17 లో 674 ఓట్లు ఉండగా జనరల్ (మహిళ) కు కేటాయించారు. ఇందులో షిర్డీ సాయి నగర్ రోడ్లు ఉన్నాయి. వార్డు 18 లో 768 ఓట్లు ఉండగా జనరల్ కేటగిరీకి ఇచ్చారు. ఇందులో రామాలయం బజారు, మున్సిపాలిటీ వెనుక బజారు ఉన్నాయి. వార్డు 19 లో 834 ఓట్లు ఉండగా జనరల్ కేటగిరీకి ఇచ్చారు. ఇందులో ఇందిరా కాలనీ సౌత్, బీఎస్ఆర్ నగర్ నార్త్ ఉన్నాయి. వార్డు 20 లో 833 ఓట్లు




ఉండగా జనరల్ (మహిళ) కు కేటాయించారు. ఇందులో బీసీ కాలనీ సౌత్, ఇందిరా కాలనీ నార్త్ ఉన్నాయి. వార్డు 21 లో 787 ఓట్లు ఉండగా ఎస్సీ (మహిళ) కు కేటాయించారు. ఇందులో పేరాయిగూడెం ఈస్ట్, నెహ్రూ నగర్ వెస్ట్ ఉన్నాయి. వార్డు 22 లో 848 ఓట్లు ఉండగా ఎస్సీ (జనరల్) కు కేటాయించారు. ఇందులో బీఎస్ఆర్ నగర్, పేరాయిగూడెం ప్రాంతాలు ఉన్నాయి.

**- ఎన్నికల కీలక గడువులు**

నామినేషన్ల స్వీకరణ జనవరి 28 నుంచి 30 వరకు కొనసాగుతుంది. ఫిబ్రవరి 11న ఉదయం 7 నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు.

# పెన్షనర్స్ డే ను పురస్కరించుకొని బాపట్ల వెంకటేశ్వర్లు కు సన్మానం

**- వెంకటేశ్వర్లు సేవలను కొనియాడిన యూనియన్ నాయకులు,రిటైర్డ్ సహా ఉద్యోగులు**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే ను మంగళవారం కొత్తగూడెం కమ్మ సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు.పెన్షనర్స్ డే వేడుకను పురస్కరించుకొని జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ హెచ్ఈఓ రిటైర్డ్ ఉద్యోగి బాపట్ల వెంకటేశ్వర్లు ను రిటైర్డ్ ఉద్యోగుల యూనియన్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.వైద్య విభాగంలో వెంకటేశ్వర్లు చేసిన సేవలను యూనియన్ నాయకులు,రిటైర్డ్ సహా ఉద్యోగులు కొనియాడారు.

# సూర్య 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా.

పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ ) - సూర్య పత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్ను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా ఆవిష్కరించారు. మంగళవారం నాడు స్థానిక సి ఆర్ భవన్లో జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, పాల్వంచ పట్టణ కార్యదర్శి సాయిబాబు, ప్రముఖ విద్యా సంస్థ వ్యవస్థాపకులు గౌతమి కృష్ణ, వీసంశెట్టి పూర్ణ చంద్ర రావు, ఉప్పు శెట్టి రాహుల్, సూర్య పత్రిక బాధ్యులు వేముల కొండలరావు తదితరులు పాల్గొన్నారు

# ముత్తగూడెం రైతు వేదికలో రైతులకు ఇన్-పుట్స్ పంపిణీ

### -కూసుమంచి ఏడీఏ సతీష్



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : జాతీయ ఆహార భద్రత మరియు పోషకాహార మిషన్ (నఫ్సమ్) పథకం కింద పెసర సాగు చేసే రైతులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రోత్సాహం అందిస్తోందని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ) సతీష్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ముత్తగూడెం రైతు వేదికలో పెసర సాగు చేస్తున్న రైతులకు వేప నూనె మరియు గడ్డి మందులను (కలుపు నివారణ మందులు) పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా ఏడీఏ సతీష్ మాట్లాడుతూ, అపరాల సాగులో నాణ్యమైన దిగుబడి సాధించాలంటే రైతులు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలని సూచించారు. పెసర పంటను ఆశించే రసం పీల్చే పురుగుల నివారణకు వేప నూనె ఎంతో ఉపయోగపడుతుందని, అలాగే కలుపు సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం రాయితీపై గడ్డి మందులను అందిస్తోందని పేర్కొన్నారు.?మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) ఉమా నాగేష్ మాట్లాడుతూ, రైతులు వ్యవసాయ అధికారుల సలహాల మేరకు మందులను పిచికారీ చేయాలని, సాగు ఖర్చు తగ్గించుకుని అధిక లాభాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ విస్తరణాధికారులు (ఏఈఓస్), రైతులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# పశుసంచార శాఖ ఉత్తమ ఉద్యోగిగా కారింగుల నందిని



మధిర, సూర్య మేజర్ న్యూస్: పశు సంవర్ధక శాఖ సంచార సేవలో ఉత్తమ సేవలు అందిస్తున్న కారింగుల నందిని ఉత్తమ ఉద్యోగిగా ఎంపిక య్యారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు జరిగిన వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకున్నారు. పశువుల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ అలాగే రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ పశువుల ఆరోగ్య సంరక్షణకై ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు అందిస్తూ పశు సేవ చేస్తున్న సందర్భంగా తనకు ఈ అవార్డు దక్కిందని కారింగుల నందిని తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా పశుసంచార శాఖ ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్, ఎమర్జెన్సీ ఎగ్జిక్యూటివ్ దుర్గా ప్రసాద్ నందిని ని అభినందించడం జరిగింది.

# సింగరేణి గ్రామపంచాయతీని అభివృద్ధిని ఉరకులు,పరుగులు పెట్టిస్తున్న సర్పంచ్..

### మేదర వీర ప్రతాప్





సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణిటకారేపల్లి జనవరి 27ఉసింగరేణి, సర్పంచ్ మేదరి వీర ప్రతాప్,సెక్రెటరీ ఉత్తమ సేవకుడు నెహ్రూ అవార్డు గ్రహీత. పనిచేసే వ్యక్తులు భారీ వాహనంతో రహదారికి మధ్య భాగంలో పెద్ద వీధిలైట్లను అమరుస్తున్నారు. గ్రామంలోని వీధిలలో 300 లైట్లు అమర్చ టానికి సిద్ధంగా ఉన్నామని. సెంట్రల్ లైటింగ్ బలుపులు56 అమరుస్తున్నారు.గ్రామ పంచా యతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. మొత్తం మీద సింగరేణి గ్రామపంచాయతీని అభివృద్ధి లోసర్పంచ్ ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నారు.

# ఏదులాపురం మున్సిపల్ చేరికలు పరంపర

### -కాంగ్రెస్‌లోకి వలసల జోరు!
### - 'చేరికల' జోరుతో కారు బేజారు.
### -31,32 వ వార్డులలో గులాబీకి షాక్



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఏదులాపురం మున్సిపాలిటీలో ఎన్నికల నగారా మోగకముందే రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. అధికార కాంగ్రెస్ పార్టీ తన వ్యూహాలకు పదును పెడుతుండటంతో, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి చెందిన కీలక నేతలు హస్తం గూటికి క్యూ కడుతున్నారు. 31,32వ వార్డులలో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ వార్డులో పట్టున్న కీలక నేతలు 31, 32వ వార్డు ఇంచార్జి మాదాసు ఉపేందర్ తమ అనుచరులతో కలిసి గులాబీ జెండాను విడనాడి హస్తం గూటికి వెంపటి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమా లు నచ్చి టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మూడు కుటుంబాలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యాలయం ఇన్చార్జి దయాకర్ రెడ్డి చేతులతో పార్టీ కండువ కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణకు ఈ వలసలే నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, వెంపటి సురేష్ బాబు, రామిశెట్టి రమేష్(గరుడ), బీరవెల్లి అశోక్ రెడ్డి, ఎర్ర శేఖర్ రెడ్డి,యాదగిరి గౌడ్, జూసెట్టి విజయలక్ష్మి, జేడీ, పొన్నెకంటి నవీన్, నారపాటి రామయ్య, పొన్నెకంటి వంశీ, తదితరులు పాల్గొన్నారు. ఏదులాపురం అభివృద్ధి మంత్రి పొంగులేటితోనే సాధ్యమన్నారు.

# పేద కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

### - అన్వర్ పాషాకు రూ.2.20 లక్షల చెక్కు అందజేత
### - మంత్రి పొంగులేటి చొరవతో ఆర్థిక వెసులుబాటు



ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ : అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) భరోసాని చ్చింది. ఏదులాపురం మున్సిపాలిటీ రెండో వార్డుకు చెందిన షేక్ అన్వర్ పాషా కుమారుడు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం భారీగా ధనం వెచ్చించారు. ఈ విషయాన్ని స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకుడు ఏనుగు మహేష్.. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేయించారు. మంత్రి సిఫారసుతో ప్రభుత్వం నుంచి రూ.2,20,000 మంజూర య్యాయి. మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుడు అన్వర్ పాషా ఈ చెక్కును అందుకున్నారు. కష్టకాలంలో తమ కుటుంబాన్ని ఆదుకున్న మంత్రికి, సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించండి

### -మధిర నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



మధిర, సూర్య మేజర్ న్యూస్ : రానున్న మున్సిపల్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం స్థానిక కార్య క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అంతా ఉమ్మడి కుటుంబంలో భావించి ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలాన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో పట్టణ ప్రాంతాల్లో రకరకాల ప్రణాళికలతో నివసిస్తున్న పేద, మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం అన్నారు 2047 విజన్ డాక్యుమెంట్ ప్రకారం త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యంగా ప్రపంచంతో పోటీ పడేందుకు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులని కోరారు.పట్టణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికంగానిలదొక్కుకు నేందుకు మెప్మా ద్వారా మున్సిపాలిటీల్లో మహిళలకు 6000 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశాంఅన్నారు తెలంగాణ రాష్ట్రం నగరరాజ్యాంగ అభివృద్ధి చెందుతుందని ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున పెరుగుతున్నాయన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని రూపొందించిహైదరాబాద్ బయటమున్సిపాలిటీల పరిధిలో అనేక క్లస్టర్లుగా విభజన చేసి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించా అన్నారు.రేర్ రూరల్ అగ్రి రీజనల్ ఎకానమీ ద్వారా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నెలకొల్పి మున్సిపాలిటీల సమీపంలోని గ్రామాల్లో ఉపాధి, ఆదాయం పొందేలా చేయడమే ప్రభుత్వం లక్ష్యం ఆయన తెలిపారు. గ్రామాల్లో ఉత్పత్తులకు మున్సిపాలిటీల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవసాయ ఉత్పత్తుల విలువను పెంచడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందన్నారుగతంలో రేషన్ కార్డుల కోసం ఎదురు చూసి చూసి అలసిపోయిన వారందరికీ కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేసి రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 1.03 కోట్ల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం అన్నారు బడుగు బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకొని అల్ప ఆదాయ వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తు వినియోగదారుల తరఫున విద్యుత్ శాఖకు ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందన్నారు.రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం అన్నఆయనహైదరాబాద్ పట్టణంలోనే కాకుండా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో స్కిల్ డెవలప్మెంట్ కోసం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రపంచ స్థాయి విద్యను పేద బడుగు బలహీన వర్గాలకు అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాట్లు ఆయన తెలిపారు.

# దేశ సరిహద్దులు మైనస్? 30 డిగ్రీల తీవ్రమైన చలిలో దేశ సేవలో మండలం పోలంపల్లి గ్రామ నివాసిలి



**-భారత మాత సేవలో అంకితభావానికి గుర్తింపుగా బెస్ట్ సోల్జర్ అవార్డు అందుకున్న పొలంపల్లి గ్రామ నివాసి.. హావల్దార్ బానోత్ దశరథ్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి జనవరి 27 ఊసింగరేణి మండలంలోని పోలంపల్లి గ్రామానికి హవల్దార్ భాను దశరథ్ మండలానికి గ్రామానికి మంచి పేరు తీసుకొస్తున్న.. దేశ సరిహద్దుల్లో మైనస్? 30 డిగ్రీల కఠినమైన చలిని సైతం లెక్కచేయకుండా భారత మాత సేవలో అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్న సింగరేణి మండల నివాసి,పొలంపల్లి గ్రామానికి చెందిన హోవల్దార్ బానోత్ దశరథ్ దేశానికి గర్వకారణంగా నిలిచారు. గత17సంవత్సరాలుగా భారత సైన్యంలో నిరంతరంగా సేవలందిస్తున్న దశరథ్ విధి నిర్వహణలో చూపిన క్రమశిక్షణ,ధైర్యసాహసాలు,దేశభక్తికి గుర్తింపుగా ఆయనకు బెస్ట్ సోల్జర్ అవార్డు లభించింది.ఈ ఘనత సింగరేణి మండలంతో పాటు పొలంపల్లి గ్రామ ప్రజలను గర్వంతో ఉప్పొంగేలా చేసింది.ఇంతకు ముందు దశరథ్ జమ్మూ,కాశ్మీర్?లోని పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో సేవలందిస్తూ, దేశ భద్రతకు ముప్పుగా మారిన ఉగ్రవాద శక్తులపై జరిగిన అనేక కీలక ఆపరేషన్లలో పాల్గొన్నారు.ఆ సమయంలో ఆయన చూపిన ధైర్యం,అప్రమత్తత,విధి పట్ల నిబద్ధత ఆయనను ఉత్తమ సైనికుడిగా నిలిపాయి.ప్రస్తుతం దేశ భద్రతకు అత్యంత సున్నితమైన ప్రాంతంగా భావించబడుతున్న సియాచిన్ ప్రాంతం సమీపంలోని చైనా సరిహద్దులో దశరథ్ విధులు నిర్వహిస్తున్నారు.తీవ్రమైన మంచు తుఫాన్లు,ఆక్సిజన్ కొరత,ప్రాణాంతక వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూనే దేశ రక్షణ బాధ్యతను అలసట లేకుండా నిర్వర్తిస్తున్నారు.దశరథ్ కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు, భార్య జమున,పిల్లలు సోహాన్ వీర్,శ్రీనిధి పొలం పల్లి గ్రామంలో నివసిస్తున్నారు.కుటుంబానికి దూరంగా ఉన్నా దేశమే తన కుటుంబమని భావించి ఆయన చేస్తున్న సేవలు గ్రామ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.హోవల్దార్ బానోత్ దశరథ్‌కు లభించిన ఈ గౌరవం పొలంపల్లి గ్రామానికే కాకుండా సింగరేణి మండల ప్రజలందరికీ గర్వకారణంగా మారింది.గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు,యువత ఆయనను అభినందిస్తూ,ఇలాంటి సైనికులే దేశానికి నిజమైన రక్షకులని కొనియాడుతున్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి 100 కోట్లు ఖర్చు చేశాం

**-మధిర నియోజకవర్గ పరిధిలో దివ్యాశీగులకు రిట్రోఫిటెడ్ మోటారు వాహనాల పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

దివ్యాంగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వం పదేళ్ళలో చేయలేని పనులని, ఈ ప్రభుత్వం రెండేళ్లలోనే చేసిందని, అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచదువుకుంటున్న దివ్యాంగులకు ఐపాడ్లు, కంప్యూటర్లు ట్యాబ్స్ ప్రజా ప్రభుత్వం అందిస్తోందన్నారు. తమది ప్రజల గురించి ఆలోచన చేసేటువంటి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వమని అన్నారు. దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని, వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.దురదృష్టవశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది, దివ్యాంగుల గురించి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని అన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. సమాజంలో ఇతరులు కన్నా ఎక్కువ అవకాశాలను, ఆసరాను దివ్యాంగులకు మనం అందించాలని అన్నారు.అంగవైకల్యంతో ఉన్నామన్న బాధ వారికి రాకుండా వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఆలోచన దిశగానే ముందుకు సాగుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఇర్రిగేషన్ ఎస్ఇ వాసంతి, విద్యుత్ ఎస్ఇ శ్రీనివాస చారి, ఆర్ అండ్ ఎస్ఇ యాకుబ్, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి విజయ చందర్, మధిర తహసీల్దార్ రాంబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కఫ్ మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయండి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ముఖ్యమంత్రి కఫ్-2026 మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య సూచించారు.మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి క్రీడల బ్రోచర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పల్లె నుంచి ప్రపంచ స్థాయిలో క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.పోటీల వలన గ్రామీణ ప్రాంతాలలో దాగి ఉన్న క్రీడా ప్రతిభవెలుగులోకి వస్తుందని అన్నారు.ఈ నెల 30 న బాలుర,31 న బాలికలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో విజేతలను జిల్లా స్థాయి కి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కబడ్డీ, ఖోఖో,వాలీబాల్, చెస్,అథ్లెటిక్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు,పీఈటీలు అన్నపూర్ణ ,రాధాకృష్ణ, సోడేపొంగు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ క్రీడల పోటీలపై సమీక్ష సమావేశం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

పెనుబల్లి మండలం విఎం బంజర హైస్కూల్లో బుధవారం నుండి రెండు రోజులు పాటు జరగనున్న సీఎం కప్ క్రీడల పోటీపై పెనుబల్లి తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామీణ స్థాయి సీఎం కప్పు క్రీడల పోటీల్లో విజేతలైన వారు మండల స్థాయిలో ఆడేందుకు అర్హత సాధిస్తారని జరగనున్న క్రీడలను క్రీడాకారులకు అసౌకర్యం కలగకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తాసిల్దార్ వీరభద్ర నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, ఎంఈఓ మోహన్ రావు, ఆర్ఐ సక్రు నాయక్, పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు మోగిన నగరా...నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

**- వైరాలో 3 ప్రభుత్వ కార్యాలయాల్లో నామినేషన్లు స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి**

**వైరా రూరల్(సూర్య న్యూస్):-**

ఫిబ్రవరి 11వ తేదీన జరగనున్న వైరా మున్సిపాలిటీ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేటి నుంచి మున్సిపాలిటీలో ఉన్న 20 వార్డుల నామినేషన్లను మూడు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వీకరించనున్నారు.వైరా మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి ఏడుగురు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లను నియమించారు.మొత్తం 20 వార్డులను ఏడు విభాగాలుగా విభించి అధికారులను కేటాయించారు. 1,2,3,వార్డులకు రిటర్నింగ్ అధికారిగా కే రమేష్ రాజు,4,5,6, వార్డులకు రిటర్నింగ్ అధికారిగా ముళ్ళపూడి రాంబాబు,7,8,9 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా సిహెచ్ నాగేశ్వరావు,10,11,12 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా టి.అనిల్ కుమార్,13,14,15, వార్డులకు రిటర్నింగ్ అధికారిగా టీ. పూర్ణచంద్రరావు,16,17,18 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా దొండపాటి శ్రీనివాస్,19,20 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా బి శ్రీమన్నారాయణ లను నియమించారు. మున్సిపాలిటీలోని 1,2,3,4, 5,6,13,14,15, వార్డులకు సంబంధించిన నామినేషన్లు




వైరాలోని మండల పశు వైద్యశాల సమీపంలో ఉన్న రైతు శిక్షణ కేంద్రం నందు స్వీకరిస్తారు. 7,8,9,10,11,12 వార్డులకు సంబంధించిన నామినేషన్లు వైరా ఎమ్మార్వో కార్యాలయంలోని అధికారులు స్వీకరిస్తారు. 16,17,18,19,20 వార్డులకు సంబంధించిన నామినేషన్లు ఎంపీడీవో కార్యాలయం నందు అధికారులు స్వీకరించనున్నారు.

సూర్య
www.suryaa.com

బుధవారం 28 జనవరి 2026

# క్రైస్తవులకు స్మశాన వాటిక స్థలం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి





వైరా రూరల్ (సూర్య న్యూస్):-

వైరా నియోజకవర్గ కేంద్రంలో మండలంలోని ప్రతి గ్రామంలో మృతి చెందిన క్రైస్తవుల వారి సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించుకునేందుకు ప్రత్యేక స్మశాన వాటిక, కమ్యూనిటీ హాల్ స్థలాలు ఏర్పాటు చేయాలని,ఉన్న స్థలాలను పరిరక్షించాలని కోరుతూ వైరా పాస్టర్స్&ఇవాంజెలిస్ట్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో క్రైస్తవుల అంత్యక్రియలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఇప్పటికైనా క్రైస్తవుల ఆత్మగౌరవం కాపాడేలా ప్రతి గ్రామంలో స్మశాన వాటికి స్థలాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ స్థానిక మండల ఎంఆర్ఓ సురేష్ ను పిలిపించి వైరా పట్టణంలో స్మశాన వాటిక లకు ఉపయోగపడే స్థలాలను గుర్తించి వెంటనే తనకు నివేదిక అందజేయాలని ఆదేశించారు అనంతరం అసోసియేషన్ పాస్టర్లు ఎమ్మార్వో సురేష్ ని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని, ఎమ్మార్వో ని కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షులు బందుల స్టీవెన్సన్,పాస్టర్లు జి.శ్యాం,కోట ఇశ్రాయేల్,కన్నెగంటి ఇశ్రాయేల్,నల్లగట్ల తిమోతి,రాజారావు, తదితరులు ఉన్నారు.

# అంగనవాడి కేంద్రాలను సందర్శించిన సిడిపిఓ నిర్మల జ్యోతి



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

కల్లూరు ప్రాజెక్ట్ పరిధి లోని లంకపల్లి సెక్టార్ లంకపల్లి వన్ ఏరుగట్ల, రామచంద్రపురం అంగన్వాడి కేంద్రాలను సిడిపిఓ నిర్మల జ్యోతి సూపర్వైజర్ అను రాధతో కలిసి మంగళవారం సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటించాలని కేంద్రానికి వచ్చే తల్లులు పిల్లలకు తగిన పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని కేంద్రంలోని ఆకుకూరలు కూరగాయలు వేసుకుని పోషణ వాటిక ఏర్పాటు చేసుకొని గర్భిణీలు బాలింతలు పిల్లలకు వండి పెట్టాలని తెలిపారు. నూతనంగా వచ్చిన సర్పంచ్లతో అంగన్వాడి లెవెల్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి కేంద్రంల నిర్వహణలో కమిటీ సభ్యులను భాగస్వామ్యంలో చేయాలని సూచించారు.

# గవర్నర్ 'ఎట్ హోమ్' వేడుకలో త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి

**-విద్యా రంగంలో త్రివేణికి దక్కిన అరుదైన గౌరవం**




ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

విద్యా రంగంలో విశేష సేవలందిస్తున్న త్రివేణి విద్యా సంస్థలకు మరో అరుదైన గౌరవం దక్కింది. భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లోక్ భవన్?లో నిర్వహించిన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'ఎట్ హోమ్' (హిట్ హోం) కార్యక్రమానికి త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి కి ప్రత్యేక ఆహ్వానం అందింది.?సోమవారం సాయంత్రం లోక్ భవన్ లాన్స్‌లో జరిగిన ఈ విశిష్ట వేడుకలో డాక్టర్ వీరేంద్ర చౌదరి పాల్గొని, గవర్నర్ ఆత్మీయ విందులో భాగమయ్యారు. రాష్ట్ర ప్రథమ పౌరుడి సమక్షంలో, పలువురు ప్రముఖులతో కలిసి ఈ వేడుకలో పాల్గొనడం త్రివేణి విద్యా సంస్థల నిరంతర కృషికి మరియు విద్యా ప్రస్థానానికి దక్కిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు.?ఈ సందర్భంగా డాక్టర్ వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ: గవర్నర్ నుండి ఈ ఆహ్వానం అందుకోవడం అరుదైన గౌరవంగా భావిస్తున్నాను. ఇది త్రివేణి కుటుంబ సభ్యులందరి సమిష్టి కృషికి దక్కిన ఫలితం. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే మా ప్రయత్నానికి ఇటువంటి అపురూపమైన ఘట్టాలు ఎంతో స్ఫూర్తినిస్తాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల త్రివేణి విద్యా సంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# గాయపడిన స్నేహితునికి...బాల్య మిత్రుల పరామర్శ..

**-మేమున్నామంటూ... కాంపెల్లి వెంకట్‌కు 25వేలు, 50 కేజీల బియ్యం ఆర్థిక చేయూత......**



వైరా రూరల్ (సూర్య న్యూస్):-

తమతోపాటు చిన్ననాటి నుండి చదువుకున్న తోటి మిత్రుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు విరిగి ఆపరేషన్ చేయించుకున్న ఆయనకు బాల్య స్నేహితులు ఆర్థిక చేయూతనందించారు.. వైరా 14వ వార్డు శాంతినగర్ కు చెందిన కాంపల్లి వెంకట్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలు ఆపరేషన్ చేయించుకున్నారు.. ఆ విషయం తెలిసిన 1992 సంవత్సరం నుండి 1998 వరకు అన్నపురెడ్డి పల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు మంగళవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.. మేమున్నామంటూ స్నేహితులందరి తరఫున 25 వేల రూపాయలు, 50కేజీ ల బియ్యం ఆర్థిక సాయం అందించారు.. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.. తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.. త్వరలోనే కాంపల్లి వెంకట్ సంపూర్ణ ఆరోగ్యంతో కోరుకుంటూ దని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో స్నేహితులు బి నవీన్ కే లక్ష్మణ్ ఎం రామారావు కే కిషోర్ ఎం సాంబశివరావు కే ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ :- 58వ డివిజన్

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు ను పరామర్శించిన:-58వ డివిజన్ ప్రముఖులు.**



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్

ఈరోజు 58వ డివిజన్లో ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం పరితపించే కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు గారు ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ కు గురై కాలు ఫ్యాక్చర్ అయిందని తెలుసుకొని వారిని పరామర్శించి, త్వరగా కోలుకొని ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో 58వ డివిజన్ ప్రముఖులు రిటైర్డ్ ఎమ్మార్వో పి. సాంబశివరావు, పెడేటి వెంకట్ మంకెన ఉప్పలయ్య , మన్నె శ్రీనివాస్ చౌదరి కర్నాటి జానకి రామారావు అక్కినపల్లి రామకృష్ణ పుసులూరి శేఖర్ చౌదరి చిలకల శ్రీనివాసరావు మామునూరు సతీష్ , పెడేటి రమేష్ తదితరులు ఉన్నారు.

# గురురత్న అవార్డు గ్రహిత యానం శ్రీరామ మూర్తి




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

మోడల్ స్కూల్ గణిత అధ్యాపకులు యానం శ్రీరామమూర్తి గురురత్న అవార్డుని అందుకున్నారు. పెనుబల్లి మండలంలోని టేకులపల్లి డాక్టర్ జె రామచంద్రన్ మెడిట్రైన్ ఫౌండేషన్ అమిత్ యూనివర్సిటీ వారు ప్రతిష్టాత్మకంగా ఇచ్చే గురు రత్న అవార్డుకు టేకులపల్లి మోడల్ స్కూల్ అధ్యాపకులు యానం శ్రీరామ్ మూర్తి ఎంపికయ్యారు. విద్యారంగంలో విశేష కృషి చేసి అనేకమంది విద్యార్థులను అనేక రంగాలలో స్థిరపడేట్లు చేసిన అధ్యాపకులకు అనేక రకాల సామర్థ్య నైపుణ్యాలను అందించడంలో భాగంగా వీరిని ఈ అవార్డుకి ఎంపిక చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. అవార్డు అందుకున్న అధ్యాపకులు శ్రీరామమూర్తిని పాఠశాల ప్రిన్సిపాల్ టీ బి రూపస్, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# దివ్యాంగ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:

ఖమ్మం జిల్లా దివ్యాంగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దివ్యాంగ ఉద్యోగ అసోసియేషన్ అధ్యక్షులు బండి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు బానోతు నాగులు, సంఘ నాయకులు ఖమ్మం జిల్లా ట్రెజరర్ నంచర్ల పృథ్వి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గోవింద కృష్ణయ్య, కేతినేని శ్రీను, సిహెచ్ వేణు, మోహన్, వెంకటేష్, సాంబశివరావు, వీర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. విద్యార్థులకు కలెక్టర్ ప్రశంసలు

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏ.ఐ. డిజిటల్ విద్యను అందించే సదుద్దేశంతో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్ కు తమ కళాశాలకు చెందిన 34 మంది విద్యార్థులు పాల్గొనటం పట్ల ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రశంసించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో తమ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆధునిక విద్యను అందించడంతో పాటు కళాశాల విద్యార్థులకు స్కేల్ అప్ ఇంటర్న్షిప్ ఇరువురికి ఉపయోగకారిగా ఉండేలా ప్రాజెక్టును తీర్చిదిద్దినట్లు తెలిపారు. జె.యన్.టి.యు హైదరాబాద్ రిజిస్ట్రార్ సూచన మేరకు తమ కళాశాలకు ఖమ్మం జిల్లాలోని కె.జి.బి.వి. ఖమ్మం రూరల్, జడ్.పి. హెచ్. యస్. సింగరాయపాలెం, టి.యస్.ఆర్.ఈ.ఐ.యస్, ఎన్కూర్, టి.జి.యమ్.యస్. కారేపల్లి 4 పాఠశాలలను అప్పగించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ప్రతి పాఠశాలకు 8 మంది విద్యార్థుల చొప్పున కేటాయించామని మరో ఇద్దరిని అదనంగా కలిపి మొత్తంగా 34 మంది విద్యార్థులను ఈ ప్రాజెక్టుకు పంపించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులు ఆయా పాఠశాలలో ఏ.ఐ. మరియు డిజిటల్ లెర్నింగ్ విధానాలపై విద్యార్థులకు నెల రోజుల పాటు శిక్షణలు అందించినట్లు కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య



తెలిపారు. "అన్న - అక్క" గా తమ కళాశాల విద్యార్థులు మెంటర్స్ గా వ్యవహరిస్తూ విద్యార్థులకు ఏ.ఐ. టూల్స్, ఈలెర్నింగ్, డిజిటల్ విద్య పై శిక్షణను అందించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ క్రమంలో తమ విద్యార్థుల పనితీరు పై ప్రతి రోజు స్కూల్ విద్యార్థులు, అధ్యాపకులు రిపోర్టును అందిస్తారని తెలిపారు. వారానికి 4 సెషన్స్ చొప్పున 4 వారాలకు 16 గంటల కోర్సును అందించారని తెలిపారు. చివరిగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రిపోర్టును అందిసా రని తెలిపారు. తమ విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరచడంతో కలెక్టర్ ప్రత్యేకంగా అభినందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇన్ చార్జిలు నూనె సరిత, యస్.డి. పాషా, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కమఠం శ్రీనివాస రావు గారిని పరామర్శించిన

### వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**



సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కమఠం శ్రీనివాస రావు గారిని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) జిల్లా ప్రతినిధి బృందం పరామర్శించింది. ఇటీవల (దీ. 17.01.2026) శ్రీనివాస రావు గారి అమ్మ గారైన కమఠం సత్యవతి గారు మరణించారు. విషయం తెలుసుకున్న డబ్ల్యూజేఐ ప్రతినిధులు యూనియన్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో మంగళవారం ఇంటికి వెళ్ళి శ్రీనివాస రావు తో పాటు ఆయన సోదరుడు కమటం రఘు లను పరామర్శించారు. సత్యవతి గారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని వేడుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆమె మరణానికి దారి తీసిన కారణాలను, వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస రావు గారిని పరామర్శించిన వారిలో డబ్ల్యూజేఐ జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నెబోయిన శ్రీనివాస రావు, ఎం.ఏ అన్సార్ పాషా, అమరనేని రామకృష్ణ, నాగరాజు దేవర, సభ్యులు కట్టెకోల చిన నరసయ్య, జాబిశెట్టి కుటుంబ రావు, బొడ్డు పల్లి రవీందర్, ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి తదితరులు వున్నారు.

## త్వరలో నూతన ఆసుపత్రిలో వైద్య సేవలు

**– ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాన్ని పరిశీలించిన డిసిహెచ్**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**





పెనుబల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని డిసిహెచ్ రాజశేఖర్ గౌడ్ మంగళవారం సందర్శించారు. నూతనంగా నిర్మించిన ఆసుపత్రిలో అవసరమయ్యే వైద్య పరికరాలు వివరాలను వైద్యాధికారిని డాక్టర్ కిరణ్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు. గతంలో సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం సింగరేణి సంస్థ ఇచ్చిన రూ 5.90 లక్షలతో దంత వైద్య పరికరాలు, ఆపరేషన్ టేబుల్లు ఇతర పరికరాలను కొనుగోలు చేస్తామనిఅయన తెలిపారు. ఆసుపత్రిలో ఇతర వైద్య పరికరాలను సమకూర్చి పూర్తిస్థాయిలో త్వరలో వైద్య సేవలకు అందుబాటులోకి తీసుకొస్తామని డి సి హెచ్ రాజశేఖర్ గౌడ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ రంజిత్, డాక్టర్ వరుణ్, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ రమ్య, డాక్టర్ స్రవంతి, ప్రజ్ఞ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ శ్రీ దురిశెట్టి అనుదీప్ ఐఏఎస్‌కు టీజీవోస్ డైరీ

### అందజేసిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2026 డైరీ ని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఐఏఎస్ ,అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వం రావు మోదుగు వేలాద్రి కార్యవర్గ సభ్యులు అందజేయడం జరిగింది. జిల్లాలోని వివిధ డిపార్ట్మెంట్ లో ని అభివృద్ధి కార్యక్రమాలను డైరీలో ప్రచురించినట్లు జిల్లా అధికారుల వివరాలను ఉద్యోగులకు అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులను ప్రచురించడం జరిగిందని వివరించారు. ఐ డి ఓ సి లోని జిల్లా జిల్లా అధికారులైన సన్యాసయ్య డి ఆర్ డి ఓ, రాంబాబు జిల్లా పంచాయతీరాజ్ అధికారి, శ్రీమతి చైతన్య జైని డిఇఓ, నవీన్ బాబు ఎస్సీ కార్పొరేషన్, గుడి కందుల జ్యోతి డిప్యూటీ డైరెక్టర్, కే చందన్ కుమార్ సివిల్ సప్లై అధికారి, ఏం వి మధుసూదన్ ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి, మహమ్మద్ ముజాహిద్ మైనారిటీ అధికారి, జి శేఖర్ రెడ్డి మిషన్ భగీరథ సూపరిండెంట్ ఇంజనీర్, డి పుష్పలత వైవాణిశ్రీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎం యాకోబ్ పర్యవేక్షక ఇంజనీర్ ఆర్ అండ్ బి, ఎన్ విజయలక్ష్మి డిప్యూటీ డైరెక్టర్, డి శ్రీనివాసులు అసిస్టెంట్ డైరెక్టర్ , యు మహేష్ బాబు జిల్లా పంచాయతీరాజ్ అధికారి, గుర్రాల వెంకటరెడ్డి సూపర్డెంట్ ఇంజనీర్, డాక్టర్ విజేత వేల్పుల డిప్యూటీ డైరెక్టర్, డి పుల్లయ్య వ్యవసాయ అధికారి, మహమ్మద్ అబ్దుల్ అలీ జిల్లా మార్కెటింగ్ అధికారి, జి నాగేందర్ రెడ్డి ఎక్సైజ్ సూపరండెంట్, వివిధ డిపార్ట్మెంట్ జిల్లా అధికారులకు గెజిటెడ్ అధికారులకు డైరీ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సూరంపల్లి రాంబాబు హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ డాక్టర్ పి విజయ్ కుమార్, హెచ్ఎంఎస్ అసోసియేషన్ అధ్యక్షులు రాయల వీరస్వామి పాల్గొన్నారు.

## ఏఎస్సైగా ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వివిధ పోలీస్ స్టేషన్ లలో హెడ్ కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి ఏఎస్సై గా ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. ఏఎస్సై గా పదోన్నతి పొందిన వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు.వరంగల్ జిల్లా కు ఒకరు, మహబూబాబాద్ జిల్లా కు ముగ్గురు బదిలీపై వెళ్ళనున్నారు. పదోన్నతి పొందిన వారిలో...బి. వాస్య,సిహెచ్. శ్రీనివాస్ రావు, ఎస్.కెకరీముద్దిన్,పి. లక్ష్మి వున్నారు.

## గ్రామాల అభివృద్ధికి అందరూ సమన్వయంతో పనిచేయాలి!

**–మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



అధికారులు ప్రజాప్రతినిధులు సమ న్వయంతో పనిచేసి ప్రగతి సాధిం చాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఎం వి మధుసూదన్ పిలుపునిచ్చారు. మంగళవారం కామేపల్లి రైతు వేదికలో నిర్వహించిన మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులు ,ప్రజా ప్రతినిధులు కలిసి అన్ని రకాల అభివృద్ధి ని సాధిస్తూ మండలాన్ని జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిలపాలని కోరారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల? కల్పనకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రవీందర్, తహసిల్దార్ సుధాకర్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ తారా దేవి మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి అవార్డు- అవార్డు గ్రహీత పోతగాని రమణ కుమార్

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



టీ మీడియా, జనవరి 27, ఖమ్మం : 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సంస్థ లిమిటెడ్ హైదరాబాద్ అవార్డు వచీచన సందర్భంగా మా ఖమ్మం జిల్లా అభివృద్ధి దాత తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ వ్యవసాయ శాఖ మార్కెటింగ్ కోపరేటివ్ చేనేత టెక్స్టైల్స్ శాఖ మంత్రివర్యులు మర్యాదపూర్వకంగా కలిసి అవార్డు వచ్చిన సందర్భంగా ఖమ్మం విజయ పాల కట్ట?ంరద లో కంప్యూటర్ ఆపరేటర్ పోతగాని రమణ కుమార్ అభినందించడం జరిగినది.

# సామాజిక మార్పుకు ప్రతినిధులు మీరు

**-క్రికెట్లో హర్మన్ ప్రీత్ కౌర్, అంతరిక్షంను చుట్టిన సునీత విలియమ్స్ కూడా మహిళామణులే..**

**-మహిళా క్రికెట్ క్రీడా పోటీలను ప్రారంభించిన మాజీ మిసెస్ ఇండియా డాక్టర్ మహమ్మద్ ఫర్హా**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జనవరి 27సామాజిక మార్పుకు ప్రతినిధులు మీరు అని, క్రికెట్లో రంగంలో హర్మన్ ప్రీత్ కౌర్, అంతరిక్షంను చుట్టిన సునీత విలియమ్స్ కూడా మహిళా మణులేనని మహిళలు పురుషులతో పాటు ఎందులోనూ తీసిపోరని మాజీ మిసెస్ ఇండియా, హైకోర్ట్ అడ్వకేట్ డాక్టర్ మహమ్మద్ ఫర్హా అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ క్రీడా మైదానంలో మహిళా క్రికెట్ క్రీడా పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఇందిరాగాంధీ 5 వ జాతీయ మహిళ టి 20 క్రికెట్ టోర్నమెంట్ క్రీడాపోటీలు ఈనెల 25 నుంచి ప్రారంభం కావడం, తనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించడంతో రావడం జరిగిందని ఆమె అన్నారు. తాను విశ్వసించేది ఒక్కటే నని, క్రీడలు దేశ గౌరవాన్ని , ప్రపంచానికి చాటి చెబుతాయని ఆమె అన్నారు. జిల్లా నుంచి మొదలుకొని భారతదేశ ఖ్యాతిని ఇమ్మడింప చేయడంలో క్రీడల పాత్రఎంతో గొప్పదని ఆమె ఉద్ఘాటించారు. భారతదేశం తరపున రిప్రజెంట్ చేసేవిధంగా కృషి చేస్తారని, మహిళా క్రీడాకారులకు తన మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. క్రీడలలో సమానత్వశీ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, పట్టుదలను ప్రదర్శిస్తూ, రూఢిగతమైన సామాజిక నియమాలను బద్దలు కొడుతున్నారని, భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా మహిళలు వివిధ క్రీడలలో అద్భుతమైన విజయాలు సాధిస్తూ, మహిళా సాధికారతకు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని, క్రీడా రంగంలో మహిళా క్రీడాకారుల ప్రధాన పాత్ర పోషిశీచడం హర్షణీయమని అన్నారు. తులత క్రీడాకారులను పరిణయం చేసుకొని టాస్ వేసి బ్యాటింగ్ నిర్వహించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ కన్వీనర్ మహమ్మద్ మతీన్, ఏ డబ్ల్యు టి సి ఏ డైరెక్టర్ సందీప్ ఆర్య, అఫీషియల్స్ దేవేందర్ శుక్ల, అమర్ తదితరులు పాల్గొన్నారు.బాగా ఆడి రాష్ట్రానికి పేరు తీసుకురండి..క్రీడారంగంలో గెలుపు ఓటములు సహజమని శక్తి వంచన లేకుండా క్రికెట్ రంగంలో తమ క్రీడా ప్రతిభను చాటుతూ బాగా ఆడి మీ రాష్ట్రానికి బంది తీసుకురావాలని అదేవిధంగా భారతదేశం తరపున ఆడే







విధంగా మీ కృషి ఉండాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా జడ్పీ బ్రాంచ్ మేనేజర్ బ్యాంక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ షేక్ ఇబ్రహీం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు చోటే బాబా అన్నారు. మంగళవారం సాయంత్రం క్రీడా పోటీల లో పాల్గొన్న క్రీడాకారులను పరిచయం చేసుకొని పలు సూచనలు చేశారు .

**క్రీడా పోటీల వివరాలు**

ఐదవ ఇందిరాగాంధీ సీనియర్ ఉమెన్ టి20 క్రికెట్ ఛాంపియన్షిప్ మూడవరోజు జరిగిన మ్యాచ్ లు ఉదయం ఆంధ్ర, మహారాష్ట్ర జట్లు తలపడగా ఆంధ్రపై మహారాష్ట్ర జట్టు విజయం సాధించింది. రెండవ మ్యాచ్ ఉత్తరాఖండ్ వర్సెస్ ఉత్తర ప్రదేశ్ జట్లు తలపడగా ఉత్తరఖండ్ జట్టు విజయం సాధించింది.మూడవ మ్యాచ్ ఆంధ్ర వర్సెస్ విదర్భ జట్లు తలపడగా విదర్భ జట్టు విజయం సాధించింది..మంగళవారం సాయంత్రం ఆంధ్ర, విదర్భ జట్లు తలపడగా విదర్భ జట్టు విజయం సాధించింది ఆంధ్రప్రదేశ్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నారు బ్యాటింగ్ మహారాష్ట్ర 20 ఓవర్లలో 1వికెట్ కోల్పోయి 197 పరుగులు చేయగా మితాలి శర్మ 69బంతులలో 116పరుగులు 13ఐ4,3ఐ6,,ఆంధ్ర 20 ఓవర్లలో 128 పరుగులు చేసి ఓటమి పాలైనారు 69 పరుగుల తేడాతో మహారాష్ట్ర జట్టు విజయం సాధించింది,2వ మ్యాచ్ =ఉత్తరఖశీడ్ జం ఉత్తర ప్రదేశ్,ఉత్తరఖాండ్ 20 ఓవర్లలో 152ఫర్ 4 వికెట్స్ రూపాలి 58 రన్స్, ఉత్తర ఖండ్ బౌలర్ షివి యాదవ్ 1.4ఓవర్లలో 4 పరుగులు ఇచ్చి 4 వికెట్స్ తీసుకున్నది,ఉత్తర్ ప్రదేశ్ 16.5 ఓవర్లలో 79 పరుగులకు ాల్ఔట్ అయింది, 73 పరుగుల తేడాతో ఉత్తర ఖండ్ విజయం సాధించింది3వామ్యాచ్విదర్భ జట్టు 137ఫర్ 5 పరుగులు చేయగా, సంస్కృతి 34రన్స్, సాధించారు.ఈనెల 28వ తేదీ ఉదయం ఢిల్లీ జం ఆంధ్ర ప్రదేశ్, జట్లు తలపడనున్నాయి

# 36వ డివిజన్ నందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం

**- సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావును సన్మానించిన డి ఎం హెచ్ వో బృందం**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలో మంగళవారం 15వ ఆర్థిక సంఘ మరియు మున్సిపల్ సాధారణ నిదులతో రూ. 243.00 లక్షల తో 36వ డివిజన్ నందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుమ్మల నాగేశ్వరరావు (వ్యవసాయ , మార్కెటింగ్ , కో-ఆపరేటివ్ , చేనేత ఁ జౌళి శాఖామాత్యులు) హాజరై ప్రారంభించిన అనంతరం డి ఎం హెచ్ వో బృందం 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు ను సన్మానించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులకు , డివిజన్ నాయకులకు మరియు ప్రజలకు పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ముందు ముందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ వో డాక్టర్ రామారావు , డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ వేణుగోపాల్ , అడిషనల్ డి ఎం హెచ్ వో చందు నాయక్ , పి ఓ ఎన్ హెచ్ ఎం ఎతీ.బిందు శ్రీ మేడం , పి ఓ ఐతీ అరుణ మేడం , యూపీహెచ్ యం ఓ ఐతీ దేవిశ్రీ , ఐతీ నిహారిక , బీడీకే యం ఓ అమీనా నాజ్ , సూపర్వైజర్స్ జైపాల్ , రజిని యూపీహెచ్ స్టాఫ్ అండ్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు .

# గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం...

**-వ్యకాస డివిజన్ కార్యదర్శి నంద్ర ప్రసాద్**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి నంద్ర ప్రసాద్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీ రామ్ జీ బిల్లును రద్దు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ చిత్రపటానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం పొన్నెకల్లు,ఎం. వెంకటాయపాలెం పంచాయతీ కార్యదర్శులు తిలక్ కిరణ్,శ్రీ లక్ష్మి లకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ...

2004లో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వామపక్షాల ఒత్తిడి మేరకు ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చి వ్యవసాయ పనులు లేని సమయంలో పేదలు ఉపాధి హామీ పనులకు వెళ్లే విధంగా కృషి చేసి పేదల నోట్లోకి నాలుగు మెతుకులు వెళ్లే విధంగా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.బిజెపి అధికారం చేపట్టిన 11 ఏళ్లలో ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు అనేక కుట్రలు చేసి చివరకు పేరు మార్పు చేసి పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్రకు పాల్పడిందని విమర్శించారు. దేశంలోని పేదలందరూ ఏకమై ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించు కోవాలని కోరారు.లేనిపక్షంలో సంఘాలకు అతీతంగా కార్మికులందరిని ఏకం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఆందోళనలు,పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ.పాలెం సర్పంచ్ వేగినాటి విజయ్ కుమార్,పొన్నెకల్ సర్పంచ్ కోటి శ్రీనివాసరావు,సంఘం మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు కత్రం ఉపేందర్,నాయకులు పొన్నం భాస్కరరావు, పొన్నం వెంకటరమణ, ఏలూరు నాగేశ్వరరావు, వరగాని మోహన్ రావు, వరగాని వెంకటయ్య,చావా నాగేశ్వరరావు,జక్కంపూడి నాగేశ్వరరావు, యండపల్లి వెంకటరామయ్య,కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ, ఏపూరి వరకుమార్,డివైఎఫ్ఐ నాయకులు పొన్నం మురళీకృష్ణ,నేరెళ్ల ఉపేందర్,కొట్టే రామయ్య, మల్లికార్జున్ పాల్గొన్నారు.

# వన్య ప్రాణులను కాపాడుకుంటూ.. ఎకో టూరిజాన్ని ప్రోత్సహించుకుందాం

**-జీవ వైవిధ్య పరిరక్షణలో అటవీ జంతువుల పాత్ర ఎనలేనిది**

**- అటవీశాఖ భద్రాద్రి సర్కిల్ స్థాయి వర్క్ షాప్ లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**-డీఎఫ్ఓతో కలిసి తెలంగాణ వన జీవన ధార బ్రోచర్ ఆవిష్కరించిన రామసహాయం**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

అడవుల్లోని వన్య ప్రాణులను కాపాడుకుంటూ.. ఎకో టూరిజాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అటవీ శాఖ ప్రత్యేక సమావేశంలో సూచిం చారు. భద్రాద్రి సర్కిల్ స్థాయి.. వర్క్ షాప్ ను ఖమ్మం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించగా.. ఎంపీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. మానవ చర్యలతో అటవీ సంపదకు, అక్కడి వన్య ప్రాణులకు హాని జరగకుండా కాపాడడంలో అటవీ శాఖ పాత్ర కీలకమైందని గుర్తు చేశారు. వన్య ప్రాణి సంరక్షణ చట్టం ఆధారంగా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు. కనకగిరి, పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్టుపై పవర్



పాయింట్ ప్రజెంటేషన్కనకగిరి, పులి గుండాల ఎకో టూరిజం ప్రాజెక్టుపై డీఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించగా.. పురోగతి బాగుందంటూ ఎంపీ అభినందించారు. ఆ ప్రాంతాల్లోని సుందరమైన పక్షులు, వన్యప్రాణులన్నింటినీ కాపాడుకుంటూ ఎకో టూరిజం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం తెలంగాణ వన జీవనధార బ్రోచర్, పులిగుండాల ఎకో టూరిజం ప్రాజెక్ట్ నమూనాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 28 జనవరి 2026

# కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాలను ఐక్యంగా తిప్పి కొట్టాలి




**-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ రంగం, రైతాంగ వ్యతిరేక విధానాలను రైతాంగం,వ్యవసాయ కూలీలు,కార్మికులు ఐక్యంగా తిప్పి కొట్టాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని మోటాపురం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన తెలంగాణ రైతు సంఘం క్యాలెండర్,చైతన్య సేద్యం పత్రిక డైరీని ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... రైతాంగ సమస్యల పరిష్కారం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో అవసరమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందించడలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. దేశంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. వ్యవసాయ రంగం నుండి రైతును పూర్తిగా దూరం చేసేందుకు అవసరమైన రైతాంగ వ్యతిరేక చట్టాలను చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించి మోసపూరిత మాటలతో కాలం గడుపుతుందన్నారు. ప్రభుత్వ అసమర్ధ విధానాల వల్ల ఇటీవల కట్ట యూరియా కోసం రైతాంగం రోజుల తరబడి క్యూలో నిలబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వారిచ్చిన కట్ట యూరియా ఏ మూలకు సరిపోక పోగా గత్యంతరం లేక రైతాంగం బ్లాకు మార్కెట్లో ఐదు నుండి 600 రూపాయల వరకు కొనుగోలు చేసి తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు చెల్లించాలని,ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాకు 500 రూపాయలు బోనస్ ను సకాలంలో చెల్లించాలని, అవసరమైన ఎరువులను సరిపడా అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్య ంలో రైతాంగంతో పాటు కార్మికులు ,కూలీలు, ప్రజలందరినీ ఐక్యం చేసి ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్,



జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ,పాలేరు డివిజన్ కార్యదర్శి గుడవర్తి నాగేశ్వర రావు,అధ్యక్షులు బిక్కసాని గంగాధర్, నేలకొండపల్లి మండల అధ్యక్ష కార్యద ర్శులు ఇంటూరి అశోక్,రచ్చ నర్సింహా రావు, కూసుమంచి, తిరుమలాయ పాలెం మండల కార్యదర్శి ప్రతాపనేని వెంకటేశ్వర్లు, బింగి రమేష్,మోటాపురం, అనాసాగరం, రాజేశ్వరపురం, వెంకటాయపాలెం గ్రామ సర్పంచులు ఏలూరి రామారావు,బొడ్డు రాంబాబు,దండ రంగయ్య, రైతులు ఎడ్ల తిరుపతిరావు,నున్న మధుసూ దన్ రావు, ఏలూరి రంగారావు,బెల్లం పుల్ల య్య,భాగం నరసింహారావు పాల్గొన్నారు.

# నెలకు ఒకసారి అన్ని పీఏసీల్లో జనరల్ ఫిజీషియన్ (ఓపి) ను ఏర్పాటు చేయాలి

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం అందించిన కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం పట్టణంలో మంగళ వారం 36వ డివిజన్ నందు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభో త్సవానికి హాజరైన వ్యవసాయ , మార్కెటింగ్ , కో - ఆపరే టివ్ , చేనేత ౘ జౌళి శాఖామాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు కు 25వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ వెంకటేశ్వర్లు నెలకు ఒకసారి అన్ని పీఏసీల్లో జనరల్ ఫిజీషియన్ (ఓపి) ను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు . వెంటనే స్పందించి అమలు చేసే విధంగా డిఎంహెచ్ఓ కు మరియు కమిషనర్ కు సూచించారని పేర్కొన్నారు .

# స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు...

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-మునిసిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను వెల్లడించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో మునిసిపల్ ఎన్నికలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రాష్ట్రంలో 7 మునిసిపల్ కార్పొరేషన్లు, 116 మునిసిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ మంగళవారం నోటిఫికేషన్ జారీచేసినట్లు కలెక్టర్ తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలోని 5 మునిసిపాలిటీలు (ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి) లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికలు జరగనున్న 5 మునిసిపాలిటీల్లో ఎలక్టోరోల్ సంబంధ 417 అభ్యంతరాలు రాగా, అన్నిటినీ పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 5 మునిసిపాలిటీల్లో 117 వార్డులు ఉన్నట్లు, 242 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సత్తుపల్లి మునిసిపాలిటిలో 28830, మధిరలో 25679, వైరా లో 24689, ఏదులాపురంలో 45256, కల్లూరు మునిసిపాలిటీలో 18866 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకొనున్నట్లు తెలిపారు.ఎన్నికల నిర్వహణకు 55 మంది ఆర్వో లు, 55 మంది ఏఆర్వో లు, 291 మంది పిఓ లు, 948 మంది ఓపిఓ లు, 26 మంది జోనల్ అధికారులు, 10 ఫ్లయింగ్ స్క్వాడ్, 10 ఎస్ఎస్టి టీములు సిద్ధం చేశామన్నారు. ఎన్నికల ఖర్చు నిఘాకు 5 గురు వ్యయ పరిశీలకులను , 2 సభ్యుల అకౌంటింగ్ టీములతో నియమించామన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి, అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు ఏదులాపురం మునిసిపాలిటీలో 13, కల్లూరు లో 7, మధిర లో 8, సత్తుపల్లి లో 8, వైరా మునిసిపాలిటీలో 7 మొత్తం 43 నామినేషన్ స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ కేంద్రాల్లో, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఏదులాపురానికి 166, కల్లూరు కు 96, సత్తుపల్లి కి 113, మధిర కు 106, వైరా కి 99 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు తెలిపారు. 5 మునిసిపాలిటీల్లోని 242 పోలింగ్ కేంద్రాల్లో 25 సెన్సిటివ్, 33 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, భద్రతా చర్యలు పటిష్టం చెందినట్లు కలెక్టర్ అన్నారు. పటిష్ట భద్రత చర్యలు చేపడుతున్నట్లు, 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి వెంటనే అమలులోకి వస్తుందని కలెక్టర్ అన్నారు. ఎన్నికలు స్వేచ్ఛ గా, న్యాయబద్ధంగా, ప్రశాంతంగా నిర్వహణకు అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ అన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

**బోనకల్ , సూర్య (మేజర్ న్యూస్) :**



రానున్న వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగా చర్యలు చేపట్టారు బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గం. మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బానోతు జ్యోతి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో నెలకొన్న పలు సమస్యల గురించి ఉప సర్పంచ్ బానోతు కొండ, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరితో కలిసి చర్చించారు. వేసవిలో నీటి ఎద్దడి వల్ల ప్రజలు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా చర్యలు తీసుకునే విధంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామంలో మరమ్మతులకు నోచుకోని చేతిపంపులను, పైపులైన్లను, మోటార్ల పనితీరు పరిశీలించి సిబ్బందితో మరమ్మత్తు పనులను చేపట్టారు. మంచినీటి ట్యాంకుల శుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామ ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా నిత్యం పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. కోతుల బాధ నుండి ప్రజలను కొంతమేరకు ఉపశమనం కలిగే విధంగా ఎలుగుబంటి వేషధారణతో పంచాయతీ సిబ్బంది విధులను చేపడుతున్నారు. ఖమ్మం బస్టాండ్ సెంటర్ నుండి సాయిబాబా ఆలయం వరకు పైప్లైన్ ద్వారా వచ్చే సరఫరా నిలిచిపోవడంతో పంచాయతీ సిబ్బంది మరమ్మతు పనులను చేపట్టారు. అట్టి పనులను ఆర్డబ్ల్యూఎస్ డి ఈ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ బానోతు కొండ, పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి లు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి లక్ష్యంగా తమ పాలకవర్గం పనిచేస్తుందని, గ్రామంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజలంతా భాగస్వామ్యమై తమకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మరీదు శేషు, అంతోటి శ్రీను, అంతోటి సునీత, షేక్ నాగుల్ మీరా, ఉప్పర శీను, జర్పుల లావణ్య, షేక్ నౌషిన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పెదమండవలో అక్రమ ఇసుక మాఫియాపై పోలీసుల ఉక్కుపాదం

**-నైట్ పెట్రోలింగ్‌లో మూడు ఇసుక ట్రాక్టర్లు సీజ్ - ముగ్గురిపై కేసు నమోదు**

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :-**



అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ముదిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు కట్టుదిట్టమైన నిఘా కొనసాగి స్తున్నారు. ఈ క్రమంలో పెదమండవ గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఈరోజు ఉదయం సుమారు 4:00 గంటల సమయంలో నైట్ పెట్రోలింగ్?లో భాగంగా పెదమండవ గ్రామ పరిధిలో పెట్రోలింగ్ చేస్తున్న ముదిగొండ పోలీసు సిబ్బంది అనుమానాస్పదంగా కదులుతున్న మూడు ట్రాక్టర్లను గుర్తించారు. వెంటనే తనిఖీలు చేపట్టగా, ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు తేలింది. ఈ ఘటనలో పెదమండవ గ్రామానికి చెందిన గొర్రెముచ్చు అశోక్, మర్రి వెంకట రమణ, ఎర్రగుంట్ల రవి లకు చెందిన మూడు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా ఇసుక తరలింపుకు పాల్పడుతున్నట్లు నిర్ధారణ కావడంతో, ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్?కు తరలించారు. ఈ ఘటనపై ముదిగొండ సర్కిల్ ఇన్?స్పెక్టర్ ఆదేశాల మేరకు ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న అక్రమ ఖనిజ రవాణాపై ఎలాంటి సడలింపులు ఉండవని స్పష్టం చేశారు.పోలీసులు హెచ్చరికఅక్రమంగా ఇసుక తవ్వకం, రవాణా, నిల్వలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు గట్టిగా హెచ్చరించారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే క్రిమినల్ కేసులు, వాహనాల స్వాధీనం, భారీ జరిమానాలు విధించబడతాయని తెలిపారు. భవిష్యత్తులో నైట్ పెట్రోలింగ్?తో పాటు ప్రత్యేక తనిఖీలు మరింత తీవ్రతరం చేస్తామని ముదిగొండ పోలీసులు స్పష్టం చేశారు..

# పాల్వంచ నుండి మేడారంకు బస్సులు ప్రారంభించిన డి.ఎస్.పి సతీష్ కుమార్



పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ ) – మేడారం జాతర సందర్భంగా పాల్వంచ బస్టాండ్ నుండి మేడారం వరకు వెళ్ళు ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ప్రారంభించారు పాల్వంచ నుండి మేడారంకు 150 కిలోమీటర్ల దూరం కి గాను పెద్దలకు 310 పిల్లలకు 170 రూపాయలు టికెట్ ఛార్జితో మహిళలకు ఆధార్ కార్డు చూపించి ఉచితంగా ప్రయాణించ వచ్చని మేడారం వెళ్ళు భక్తులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగపరచుకోవాలని భద్రాచలం డిపో మేనేజర్ జంగయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో మధిర డిపో మేనేజర్ రామయ్య కొత్తగూడెం డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి చీఫ్ ఇన్స్పెక్టర్ విజయ శ్రీ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాంకుమార్, సామాజిక సేవా కార్యకర్త యడ్లపల్లి శ్రీనివాసరావు , ఇజ్రాయిల్ ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన అధికారి.



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండల పరిది లోని కొత్త తండా. జి, చంద్రు తండా గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కుమారి బైరు మల్లేశ్వరి మంగళవారం పరిశీలించినట్లు తెలిపారు. అనంతరం ఆమె పని చేస్తున్న కూలీలతో మాట్లాడారు. దినసరి వేతనం రోజుకు రూ 307/– పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త తండ జి సర్పంచ్ తారాచంద్ , చంద్రు తండా గ్రామ సర్పంచ్ . సంతోషి ,ఎపిఓ. కాళంగి శ్రీనివాస్, కార్యదర్శులు రజిత, కృష్ణ చైతన్య, సాంకేతిక సహాయకులు స్వప్న, వెంకటరమణ, క్షేత్ర సహాయకులు బాలాజీ, శిరోమణి మేట్ లు తదితరులు పాల్గొన్నారు.

# సాయిరాం తండాలో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం

**– విద్యుత్ పనులను పర్యవేక్షించిన సర్పంచ్ బానోత్ సుమలత**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండలంలోని సాయిరాం తండ గ్రామంలో గత కొన్ని ఏళ్లుగా విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన బానోత్ సుమలత పరిష్కరించారు.గ్రామంలో కరెంట్ లో వోల్టేజ్ తొ గ్రామ ప్రజలకు కలుగుతున్న అసౌకార్యాన్ని గుర్తించిన గ్రామ సర్పంచ్ బానోత్ సుమలత సమస్యను మండల విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.విద్యుత్ అధికారుల సహాయంతో గ్రామంలో నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయించారు.సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టిన అతి కొద్ది సమయంలోనే కరెంట్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన సర్పంచ్ సుమలత ను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్ మెన్ నల్లగట్ల భాస్కర్ రావు,గ్రామస్తులు భూక్య సక్రు,కేళోత్ జామ్లు, మాజీ ఎంపీటీసీ బానోత్ రాంజీ,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ సక్రమంగా అందజేస్తాం.



పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )– ప్రభుత్వ పథకాల ను నిష్పక్షపాతంగా పేదలు అందరికీ అందించడం జరుగుతుందని ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి గారు సూచించారు. మందరికలపాడు గ్రామపంచాయతీలో "మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అధికారులు" అనురాగ్ శ్రీ వస్తావా, ఎండి తస్కెనల్, మయాంకు చౌదరి, సునీల్ సర్వే, చందన్ కుమార్ లు గత మూడు రోజులుగా ఉపాధి హామీ పథకం ద్వారా ఎటువంటి పనులు చేశారు, అంగన్వాడి ద్వారా పిల్లలకు తల్లులకు ఏ రకంగా సేవలు అందుతున్నాయి, ఆరోగ్య సేవలు, డ్వాక్రా సంఘాల ద్వారా ఎటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అనేది పరిశీలించడం జరిగింది. గత మూడు రోజులుగా గ్రామంలో ఉంటూ ఆర్థిక, సామాజిక పరిస్థితులపై అవగాహన కొరకు గ్రామస్తులతో కలిసి చిత్రపటం రూపొందించారు. గుత్తి కోయ కుటుంబాల వారు ఏ రకంగా జీవనం సాగిస్తున్నారు వారి స్థితిగతులను కూడా తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ లక్ష్మి, ఏపీవో పోరండ్ల రంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు మోజెస్ కుమార్, సయ్యద్ బాబా, ఏఎన్ఎం లు ఎం.వసంత, జ్యోతి, అంగన్వాడి టీచర్ కే.పద్మ, ఆశ వర్కర్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు .

# మేడారానికి ప్రత్యేక బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



మణుగూరు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)– ;మణుగూరు నుండి మేడారం మహాజాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఆర్టీసీ సంస్థ మణుగూరు వాసవీ సురక్ష బస్టాండ్ నుండి చేసిన స్పెషల్ బస్సులను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక బస్సు సర్వీసులను మంగళవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జాతరకు వెళ్లే భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.భక్తులు ఈ ప్రత్యేక బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యామ్ సుందర్,ఏ ఎం ఎఫ్ విజయ, ఆఫీస్ సూపరింటెండెంట్ సురేందర్, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, కట్టు మల్లారం సర్పంచ్ జగిడి ప్రసాద్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, 14వ టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి , 12వ టైర్ సెక్రెటరీ సురేందర్ రెడ్డి, భోగినేని వరలక్ష్మి, సీనియర్ నాయకులు పోలమూరు రాజు, రామ్ రెడ్డి, జీవి, ఎస్. గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటు తో మరణించిన సహచర ఉద్యోగి కుటుంబానికి చేయూత



పాల్వంచ:,, సూర్య ( మేజర్ న్యూస్ )–పాల్వంచ పట్టణం రాహుల్ గాంధీ నగర్ లో జీవిస్తూ జెన్–కో గ్రేట్–3 ఆర్టిజన్ గా విధులు నిర్వహిస్థూ ఆకస్మిక గుండెపోటుతో మరణించిన ఎడెల్లి సైదులు కుటుంబానికి కేటీపీఎస్ ఉన్నత ఉద్యోగులు ఆర్థిక చేయూత ను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.మృతుడు రోజువారీ వృత్తిలో భాగంగా తెల్లవారు ఝామునే నిద్ర లేచి విధులకు వెళ్లేందుకు సిద్ధం అవుతుండగా ఒక్కసారిగా గుండెలో నొప్పితో కిందపడిపోయారు.కుటుంబ సభ్యులు ప్రైవేట్ వాహనంలో ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ప్రకటించారు.తమతో రోజూ ఆనందంగా విధులు నిర్వహించే సైదులు మరణించడంతో అధికారులు ఒక్కసారిగా అవాక్కయారు.జెన్ కో విభాగంలో పనిచేస్తున్న వెంకట కృష్ణ ప్రసాద్ ఐజు, శ్రీనివాస్ ూజు,కొల్లరావు,ూజు, రఘువీర్ ూజు లు 30 వేలు తక్షణ సహాయం కింద మృతుడి భార్య సమత కు అందజేయడంతో పాటు భవిష్యత్ లో సైదులు కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మృతుడికి కుమారుడు ఈశ్వర్,కుమార్తె స్నేహిత ఉన్నారు.

సూర్య
బుధవారం 28, జనవరి 2026

# ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల విడుదలకు కృషి చేస్తా

**- ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నిస్తాను.**

**- పి ఆర్ టి యు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి**

కొత్తగూడెం సింగరేణి, సూర్య ( మేజర్ న్యూస్ )= ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల విడుదల కోసం కృషి చేస్తూనే ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తానని పిఆర్టియు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొత్తగూడెంలోని పి ఆర్ టి యు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డి.వెంకటేశ్వరరావు (డీవీ) నాయకత్వంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవి నిర్వహణలో పి ఆర్ టి యు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర రావు, రత్నాకర్ రావు లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం ముఖ్య నాయకులు ప్రాథమిక సభ్యులు పాల్గొని వివిధ ఉపాధ్యాయ సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా టి ఆర్ టి యు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విడుదలకు, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వంతో మాట్లాడి సాధించే దిశగా ప్రయత్నిస్తానన్నారు. అదేవిధంగా ఐ టి డి ఏ లో పని చేస్తున్న మహిళ సి ఆర్ టి లకు మెటర్నిటీ లీవ్ ఇప్పించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలియజేశారు. అదేవిధంగా ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావిస్తూ పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులకు వారికి రావలసిన బకాయిలను వెంటనే అందించాలని, అలాగే ఐటీడీఏ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలను, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు . ఈ సమావేశంలో సుమారు 300 మంది సభ్యులు పాల్గొన్నారు. అత్యధికంగా వందమంది మహిళా ఉపాధ్యాయునీలు పాల్గొనడం విశేషం .ఈ సందర్భంగా డి. వి ,రవి నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం పి ఆర్ టి యు సభ్యులు వందలాది సంఖ్యలో సంఘం తెలంగాణ సంఘం సభ్యత్వాలను తీసుకోవడం జరిగింది.

# మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**- ఇల్లందులో ఒక్కసారి గా వేడెక్కిన రాజకీయ వాతావరణం**

**- సమయం అతి తక్కువగా ఉండటంతో అభ్యర్థుల ఎంపిక లో రాజకీయ పార్టీలు**



ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్) -మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ఆశావాహుల్లో సందడి మొదలైంది. ఇల్లందు పట్టణంలోని కాంగ్రెస్, టిఆర్ఎస్ ఆశావాహులు తాము నమ్మిన నాయకుల దగ్గరకు వెళ్లి పైరవీలు మొదలుపెట్టారు. కాంగ్రెస్ పార్టీలో గత వారం రోజులుగా అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం జరుగునే ఉంది. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో 24 వార్డులకు చెందిన ఆశావాహులను ఇప్పటికే రెండు మూడు దఫాలుగా పిలిపించి ఇంటర్వ్యూ చేశారు. సెమీఫైనల్ లో ప్రతి వార్డు నుండి ఇద్దరు ఆశావాహులను ఎంపిక చేసి అందులో సమర్థవంతుడైన వ్యక్తిని నిర్ణయించేందుకు కసరత్తు చేస్తున్నారు. గత ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లు ఈ ఎన్నికల్లో కూడా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. అందులో కొంతమందికి రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో పక్కవార్డుల్లోకి వెళ్లి పోటీ చేయాలని కుతూహలంగా ఉన్నారు. ఎమ్మెల్యే కోరం ఆధ్వర్యంలో ఏర్పాటైన అభ్యర్థుల ఎంపిక కమిటీ సభ్యులు గత నాలుగు రోజులుగా ఇదే పనిలో ఉన్నారు. ఆశవాహులు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ చుట్టూ తిరుగుతూ టికెట్ కేటాయించవలసిందిగా అభ్యర్థిస్తున్నారు. నామినేషన్లకు ఈనెల 30 వరకు గడువు ఉండటంతో అధిష్టాన వర్గం ఆదేశాల మేరకు ఆశావాహులందరూ నామినేషన్లు చేసుకోవాలని అందులో ఎవరికి టికెట్ వస్తే మిగతావారు ఎమ్మెల్యే కోటరీ చెబుతుంది. ఇకపోతే చైర్మన్ అభ్యర్థి ఎవరన్నది ఇప్పుడే చెప్పడం సాధ్యం కాదని, ఆశావాహులు గెలిచిన తర్వాత పార్టీ నిర్ణయం మేరకు చైర్మన్ ను ప్రకటిస్తామని చెప్పడం జరుగుతుంది. ఇకపోతే అలయన్స్ విషయానికి వస్తే సిపిఐ పార్టీ ఆరు స్థానాలను, సిపిఎం మూడు స్థానాలను, టిడిపి మూడు స్థానాలను అడిగినట్లు తెలిసింది. మొత్తం 24 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను నిలబెట్టడానికి రంగం సిద్ధం చేయగా అలయన్స్ లో ఎన్ని స్థానాలను ఇవ్వవలసి ఉంటుందో ఇంకా తేలలేదు.

**- బిఆర్ఎస్ లో మొదలైన సందడి**

నోటిఫికేషన్ విడుదల కావడంతో బిఆర్ఎస్ పార్టీలో కూడా మున్సిపల్ ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. 24 వార్డుల్లో పోటీ చేయాలని పార్టీ నిర్ణయించింది. ఇందులో ఇతర పార్టీలతో అలయన్స్ ఉండకపోవచ్చునని, ఒంటరిగానే పోటీ చేయాలని భావిస్తున్నారు. గత పాలకవర్గంలో సిట్టింగ్ లుగా ఉన్న కౌన్సిలర్లకు మళ్లీ టికెట్లు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఇందులో కొందరికి రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో ఇతర వార్డులను ఆశ్రయించినట్లు తెలిసింది. గెలుపు గుర్రాల కోసం పార్టీ అధిష్టాన వర్గం ఎప్పటికప్పుడు ఆరాతీస్తూ గతంలో వారికి ఉన్న అనుభవం, ప్రజల్లో పేరు ప్రతిష్టలను పరిగణలోకి తీసుకుంటుంది. చైర్మన్ అభ్యర్థి విషయానికొస్తే గత కౌన్సిల్లో ఉన్న మహిళనే నిర్ణయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో చేసిన అభివృద్ధి, పథకాలను గురించి వార్డుల్లో కార్యకర్తలు ప్రచారం చేస్తూనే ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఇప్పటికే 24 వార్డుల్లో ప్రచార కార్యక్రమాన్ని ఒక దఫా ముగించారు. ఇల్లందు మున్సిపల్ ఎన్నికల పార్టీ ఇన్చార్జిగా ఆర్జెడి కృష్ణను అధిష్టాన వర్గం పంపించింది. ఎన్నికల ప్రచారంలో పార్టీ జిల్లా రాష్ట్ర నాయకులు ఇల్లందుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# అతివేగమే ప్రమాదాలకు ప్రధాన కారణం - సి ఐ కె. వెంకటేశ్వరావు



**- ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం.**

**- రోడ్డు భద్రతపై అందరికీ అవగాహన ఉండాలి**

మణుగూరు ఆర్ సి/పినపాక ;రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసులు మంగళవారం పినపాక మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజలకు ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడూళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వరావు మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. వాహనదారులు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల కలిగే నష్టాలను వారు ప్రజలకు వివరించారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్, సీట్?బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని,అతివేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, వాహనదారులు సూచిక బోర్డులు, సిగ్నళ్లను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతపై బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను తగ్గించగలమని వారుతెలిపారు. ఈ అవగాహన సదస్సులో తహశీల్దార్ గోపాలకృష్ణ, ఎంపిడిఓ సంకీర్త్, ఎస్ఐ సురేష్, ప్రభుత్వ వైద్యులు ప్రశాంత్, ఉద్యోగులు, స్థానిక ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బి.సి బాలుర వసతి గృహం (బి)లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన డి.డి జి.జ్యోతి

**విద్యార్థులు విద్యలో ప్రతిభ చూపి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**

**ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లావెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జి .జ్యోతి**





ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జిల్లా జి. జ్యోతి నగరం లోని బాలుర వసతి గృహము (బి)ను సందర్శించి విద్యార్థులకు చలి నుండి రక్షణ కొరకు బ్లాంకెట్స్, (రగ్గులు)ను విద్యార్థులకు పంచారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జీ. జ్యోతి మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు వసతి గృహానికి మంచి పేరు సంపాదించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని, అన్నారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం డివిజన్ అధికారి వెంగళరావు కల్లూరు డివిజన్ అధికారి ని గ్రేసమ్మ హాస్టల్ సంక్షేమ అధికారి షేక్ సైదులు జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు నాలుగవ తరగతి తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గా భవాని కుటుంబానికి సుమంత్ ఆర్థిక చేయూత



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-మండలంలోని గుండెపుడి గ్రామ పంచాయతీ పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పూనెం వెంకటేశ్వర్లు కుమార్తె దుర్గా భవాని అనారోగ్యం చికిత్స పొందుతూ ఇటీవల మరణించింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దుద్దుకూరి సుమంత్ మంగళవారం భవాని కుటుంబ సభ్యులను పరామర్శించారు. దుర్గా భవాని పీజీ చదువుతొందని,ఉన్నత చదువుల అనంతరం ఉద్యోగంతొ తమ కుటుంబానికి అండగా ఉంటుందనుకున్న సమయంలో అనారోగ్యం పాలై చనిపోయిందని భవాని తండ్రి వెంకటేశ్వర్లు సుమంత్ కు తెలిపారు. చదువుకునె వయస్సులోనే భవాని చనిపోవడం బాధాకరమని,సంతాపం తెలిపారు. మిత్రుల సహకారంతో దుర్గాభవాని కుటుంబానికి దుద్దుకూరి సుమంత్ 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కృష్ణయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్,జవ్వాది వీరయ్య,భూక్యా నర్సింహారావు,వార్డు సభ్యులు వేల్పుల గోపాలకృష్ణ,దొప్ప సత్యం,చింతకాయల శ్రీను,పూనెం పద్మ,ముక్తి లక్ష్మి,వాడె నర్సింహారావు,పూనెం సత్యావతి,జారే సీత,స్వరూప,ముక్తి రాజులు,రమేష్ బాబు,వెంకటేశ్వర్లు,ఈసం శివాజీ,పూనెం రాహుల్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల? స్థితిగతులు, పథకాల అమలుపై ఐఈఎస్ అధికారుల పరిశీలన





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ పంచాయతీలోని గ్రామాల?ను ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్ (ఐఈఎస్) అధికారులు తుషార్ కుమార్, యూపీఎస్సీ 2021 బ్యాచ్ ఉత్తరప్రదేశ్, మహేంద్ర పోర్వాల్, యూపీఎస్సీ 2023 బ్యాచ్ మధ్యప్రదేశ్, రంజన్ కిషోర్, యూపీఎస్సీ 2023 బ్యాచ్, బీహార్, నీరజ్ కుమార్ శర్మ యూపీఎస్సీ 2024 బ్యాచ్ రాజస్థాన్, సుమిత్ మీనా రాజస్థాన్ యూపీఎస్సీ 2024 బ్యాచ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో స్థితిగతులు, రాష్ట్ర, కేంద్రం ప్రభుత్వ పథకాల అమలు తీరు, జీవన విధానంపై మండలంలోని ఆయా శాఖ?ల అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని గ్రామాలను సందర్శించి వారి జీవన విధానం, ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న వలసకూలీల పరిస్థితులు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు తెలుసుకుని నివేదికలు తయారు చేయనున్నారు. మండల అధికారులు ఆనందకుమార్, ఎంపీడీఓ బైరు మల్లీశ్వరి, ఎంపీఓ గాంధీ, ఏపీఓ శ్రీనివాస్, ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సర్పంచ్ పూల్బంతి, ఉప సర్పంచ్ చేతుల నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్వేత, హౌసింగ్ ఏఈ నునావత్ గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లఖన్, చింతల్లంక పంచాయతీ కార్యదర్శి రుబీనా, మెడికల్ అధికారి వెంకటేశ్వర్లు, హెచ్ పార్వతి, ఏఈఓ శ్రావణి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారిగా అరుణ్ కుమార్ రాజా పదవి బాధ్యతలు



ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్ )–ఆళ్లపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ అధికారి ఏవో అనిల్ కుమార్ రైతుల సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలతో మమేకమవుతూ విధులు నిర్వహించి బదిలీపై డోర్నకల్ మండలానికి వెళ్లడంతో వారి స్థానంలోకి ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారిగా నూతనంగా ఏవో అరుణ్ కుమార్ రాజా పదవి బాధ్యతలు స్వీకరించారు.

## తుమ్మలచెరువు పర్యాటక కేంద్రానికి రహదారి మంజూరు చేయాలి

**ఐటీడీఏ పీవోకు సర్పంచ్ మర్రి సంధ్య విజ్ఞప్తి**

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్ )–తుమ్మలచెరువు పర్యాటక కేంద్రాన్ని మంగళవారం సాయంత్రం భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ సందర్శించారు. ఈ సందర్భంగా పర్యాటక కేంద్రంలోని మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం మొండికుంట గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ, తుమ్మలచెరువు పర్యాటక కేంద్రానికి ప్రధాన సమస్య బీటీ రహదారి నిర్మాణం లేకపోవడమేనని పేర్కొన్నారు. రహదారి సౌకర్యం లేకపోవడంతో పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అటవీ భూమి సమీపంలో రహదారి నిర్మాణానికి ఫారెస్ట్ శాఖ నుంచి క్లియరెన్స్ లభించకపోవడంతో సమస్యలు ఏర్పడుతున్నాయని ఆమె వివరించారు. అటవీ భూమికి సమీపంలో ఉన్న రెవెన్యూ భూమిని బదిలీ చేయించి, రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే పర్యాటకులను ఆకర్షించేలా గెస్ట్ హౌస్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని ఐటీడీఏ పీవో బి. రాహుల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి పాల్గొన్నారు.



## ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**– సిఐటీయు రాష్ట్ర అధ్యక్షులు మంద నర్సింహారావు.**

కొత్తగూడెం సింగరేణి, సూర్య( మేజర్ న్యూస్)–తెలంగాణలో రాష్ట్రలో మున్సిపల్ ఎన్నికలు జరగబోతున్న సందర్భంగా ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు పేర్కొన్నారు. మంగళవారం కొత్తగూడెం సిఐటియు కార్యాలయంలో బ్రాంచ్ కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు కార్మికుల చిరకాలపు కోరిక సొంత ఇంటి పథకం అమలు చేస్తామని, మారు పేర్ల సవరణ చేస్తామని, పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ రియంబర్స్మెంట్ చెల్లింపు చేస్తామని, మెడికల్ బోర్డు, కారుణ్య నియామకాలు అమలు చేస్తామని అనేకమైన వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు.. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ముందు ప్రభుత్వ ప్రతినిధులు గా ఎమ్మెల్యేలు, ఎంపీలు కోల్ బెల్టు పిట్టు , మైన్స్, డిపార్ట్మెంట్లలో తిరిగి ప్రభుత్వం మాదే, ఏది చేసినా మేమే చేయాలి, ఇచ్చేది మేమే, తెచ్చేది మేమే, అనే పద్ధతుల్లో కార్మికులను నమ్మించినందుకు సింగరేణి వ్యాప్తంగా ఎఐటియుసి కి గుర్తింపునిచ్చి , ప్రాతినిధ్య సంఘముగా ఐఎన్ టియుసి కి గుర్తింపుని ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. గెలిసిన సంఘం ఏఐటియుసి తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తుందని వ్యాఖ్యానించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వ మైన ఐ ఎన్ టి యు సి ప్రాతినిధ్య సంఘం ఇచ్చిన హామీలను ఇప్పటివరకు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆరోపించారు. పది నెలలుగా మెడికల్ బోర్డు, కారుణ్య నియామకాలు ఏమి జరుగని స్థితిలో కార్మికులు ఆవేశంతో కాంగ్రెస్ ప్రభుత్వపైన ఉన్నారన్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల ముందు యైన ఇచ్చిన హామీలను ఒక తుది రూపం చేయకుంటే మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్లు గల్లంతయ్యే పరిస్థితి కనబడుతుందని వ్యాఖ్యానించారు. సింగరేణి కోల్ బెల్టు ప్రాంతంలోని కార్మికులు అనుకుంటున్నారని తెలిపారన్నారు. ఎనిమిది జిల్లాలలో ఉన్న సింగరేణి ప్రాంతంలో నిశ్శబ్దమైన ఓటింగ్ సరళి జరిగే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జరుగబోయే మున్సిపల్ ఎన్నికలు పై ప్రభావం చూపే అవకాశాలు ఎక్కువగా కనబడుతున్న నేపథ్యంలో కార్మికుల మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.




# హైస్కూలులో జంతు సంక్షేమ పక్షోత్సవాలు



**– జంతు సంరక్షణపై అవగాహన**

మణుగూరు రూరల్ ,సూర్య (మేజర్ న్యూస్)–జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో సందర్భంగా జిల్లా పరిషత్ హైస్కూలులో జంతువుల పట్ల సంరక్షణ పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులు, పదవ తరగతి విద్యార్థులకు నోట్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మండల పశువైద్యాధికారి డా. సరస్వతి ఆధ్వర్యంలో, పాఠశాల హెచ్?ఎం జి. నాగశ్రీ సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ హెచ్?ఎం నాగభూషణం, ఉపాధ్యాయులు పరమయ్య, వెటర్నరీ సిబ్బంది ఎస్.ప్రతాప్, పి. వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కబడ్డీ పోటీల నిర్వహణ భేష్

**– పి డి వీరన్నను అభినందించిన కలెక్టర్**
**– గణతంత్ర వేడుకల్లో ప్రశంశ పత్రం**



మణుగూరు ఆర్ సి/పినపాక సూర్య (మేజర్ న్యూస్)–; మండలంలోని ఈ.బయ్యారం గ్రామంలో 69వ జాతీయస్థాయి కబడ్డీ పోటీలను ఘనంగా నిర్వహించినందుకు పీడీ వీరన్నను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించారు. గణతంత్ర దినోత్సవశీ సందర్భంగా ప్రశంశాపత్రాన్నివీరన్నకు కలెక్టర్ అందజేశారు. ఏడూళ్ల బయ్యారం గ్రామంలో జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చినందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాభిమానులు, అధికారులు పాల్గొని పీడీ వీరన్నను సత్కరించారు.

## కాపర్? వైర్? చోరీ...

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండలంలోని పెట్రాంచెలక సమీపంలో 25 కె.వి ట్రాన్స్?ఫార్మర్?లో ఉన్న కాపర్? వైర్?ను గుర్తు తెలియని దుండగులు మంగళవారం చోరీ చేశారు. వివరాల్లో కెళితే ...టేకులపల్లి మండలం పెట్రాంచెలక గ్రామ సమీపంలో చేనులో 25 కె.వి ట్రాన్స్ఫార్మర్? ఉంది. సోమవారం రాత్రి అర్ధరాత్రి దాటిన తరువాత గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్?ఫార్మర్?ను పగులగొట్టి అందుకులోని కాపర్?వైర్?ను చోరీ చేశారు. ఈ ఘటనపై టేకులపల్లి ఏఈ హాట్కర్ దేవా



బోడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇటీవలే ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సమీపంలో కూడా ట్రాన్స్? ఫార్మర్? కాపర్ వైర్ చోరీ చేశారు. కాపర్ వైర్ దుండగులను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

# అప్పులు దొరక్క రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ పై ప్రభుత్వం కన్ను

– రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
– పెన్షనర్స్ డే కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్




కొత్తగూడెం, సూర్య( )– ప్రభుత్వానికి అప్పులు పుట్టక రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగులు దాచుకున్న బెనిఫిట్స్ సొమ్ముపై కన్ను పడిందని కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యానించారు. పెన్షనర్స్ డే సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని నర్కొండకర్ నగర్ లో ఉన్న కమ్మ సత్రంలో మంగళవారం రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర పెన్షనర్స్ డే భద్రాద్రి జిల్లా సదస్సులో ఎమ్మెల్యే కూనంనేని ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రిటైర్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నో బాధ్యతలు ఉంటాయని, వాళ్ళకుటుంబ అవసరాలకు తగిన విధంగా ప్లానింగ్ చేసుకొని, ఆర్థిక వనరులను సమకూర్చుకునేందుకు వారికి ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ను ప్రభుత్వం సత్వరమే చెల్లించాలని కోరారు. ఈ విషయమై తాను రానున్న అసెంబ్లీ సమావేశాలలో ఖచ్చితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కారం చేయాలనీ కోరుకుంటున్నాను అన్నారు. ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులు సామాజిక సంపదని, వారి సేవలను మరిచిన వారికి భవిష్యత్తు ఆశాజనకంగా ఉండదని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు తనకు తెలుసని, తప్పక ముఖ్యమంత్రి తో మాట్లాడి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. 2024 మార్చి నుండి రిటైర్ అయిన ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను విడుదల చేసేందుకు ఇప్పటికే తాను కృషి చేశానని, పెన్షనర్లకు రావలసిన ఆరోగ్య కార్డులు (నగదు రహిత వైద్యం), భద్రాద్రి జిల్లా కేంద్రంలో నిర్వహించవలసిన వెల్నెస్ సెంటర్, పెండింగ్ డీ ఏ ల విడుదల, తదితర రాయితీల కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులు శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని, సమస్యలను ధ్రుడదీక్షతో ఎదుర్కోవాలని, ప్రజలకు సేవ అందించడంలో తోడ్పాటు ఇవ్వాలని,అనేక రకాల సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రిటైర్డ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఈ జీ ఆర్ వెస్లీ అధ్యక్షతన జరిగిన పెన్షనర్స్ డే సదస్సు లో 2026 జనవరి నుండి కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకురావాలనుకున్న పెన్షన్ బిల్లును వెంటనే రద్దు పరచాలని, పెన్షనర్ల మధ్యన విభజన సృష్టించవద్దని, ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల హక్కులను రక్షించాలని ఈ సదస్సు తీర్మానించింది. గతంలో పెన్షన్ హక్కును సాధించి పెట్టిన డిఎస్ నకారా సేవలను కొనియాడుతూ, మరొకసారి నకారా చేసిన ఉద్యమాన్ని చేపట్టవలసిన పరిస్థితిలు మరల ఆసన్నమయ్యేనని సదస్సు అభిప్రాయపడింది. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ను ఘనంగా సన్మానించారు. అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులను, సీనియర్ పెన్షనర్లను, అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సదస్సులో జిల్లా ట్రెజరీ కార్యాలయం నుండి డిప్యూటీ డైరెక్టర్ జే. మీనాక్షి, ఏ టీ ఓ ఎం. వెంకటేశ్వరరావు , సీనియర్ అకౌంటెంట్ బీ. విజయ్ కుమార్,టీజీఈ జాక్ చైర్మన్ అమరనేని రామారావు, కన్వీనర్ ఎస్. వెంకట పుల్లయ్య, ఖమ్మం జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి తాళ్లూరు వేణు, జిల్లా నాయకులు ఎస్. వెంకటపతి రాజు, టీ ఎస్ జీ ఆర్ ఈ ఏ చుంచుపల్లి యూనిట్ అధ్యక్షులు అంకం పాపయ్య, కొత్తగూడెం (హెడ్ క్వాటర్స్) అధ్యక్షులు ఎల్. రాములు పాల్గొని మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కోటేశ్వరరావు నివేదికను ప్రవేశ పెట్టారు. జిల్లా లోని పది యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## పాల్వంచలో రోడ్డు ప్రమాదం: టిప్పర్ లారీ ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్ )– పాల్వంచ పట్టణంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ ఖురా ఉద్యోగి తీవ్రంగా గాయపడ్డారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి బాధితుడి కుమార్తె మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పాల్వంచ నెహ్రూ నగర్?కు చెందిన నువ్వుల గీత తండ్రి, ఉట్ల విజయరావు (67), గత నెల డిసెంబర్ 24న ఉదయం తన టీవీఎస్ ఎక్స్?ఎల్ (ఎూ శూ) మోటార్ సైకిల్?పై మార్కెట్?కు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఉదయం 10:30 గంటల సమయంలో అంబేద్కర్? సెంటర్ వద్ద గల రిలయన్స్ స్మార్ట్ సూపర్ మార్కెట్ ఎదురుగా రాగానే, భద్రాచలం నుండి కొత్తగూడెం వైపు వెళ్తున్న టిప్పర్ లారీ (టూ 28ఊదీ 2889) అతివేగంగా వచ్చి విజయరావు ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి బలంగా ఢీకొట్టింది.

– తీవ్ర గాయాలు – చికిత్స:

ఈ ప్రమాదంలో విజయరావు రోడ్డుపై పడిపోగా, ఆయన ఎడమ కాలు పాదం తీవ్రంగా చితికి రక్తగాయమైంది. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు ఆయన్ను మొదట పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి, ఆపై మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని ఆరోగ్య హాస్పిటల్?కు తరలించారు. అక్కడ ఆయన కాలికి శస్త్రచికిత్స జరిగింది. జనవరి 2వ తేదీ వరకు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఆయన డిశ్చార్జ్ అయ్యారు.ప్రమాదానికి కారణమైన టిప్పర్ లారీ డ్రైవర్?ను ఇరవెండి పై కొత్తూరుకు చెందిన కారం జగదీష్ (22) గా గుర్తించారు. తన తండ్రికి డ్రెస్సింగ్ చేయించడం మరియు ఇతర ఆరోగ్య సంరక్షణ పనుల్లో బిజీగా ఉండటం వల్ల ఫిర్యాదు చేయడం ఆలస్యమైందని బాధితుడి కుమార్తె గీత ఫిర్యాదులో పేర్కొన్నారు. డ్రైవర్?పై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఆమె పాల్వంచ పోలీసులను కోరారు.

# స్థానిక యుద్ధానికి మేం సిద్ధం

– తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ భద్రాద్రి అధ్యక్షులు కట్ట సతీష్

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బహుజనుల రాజ్యాధికార సాధనగా భవిష్యత్తు పోరాట లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ అన్నారు. మంగళవారం మండలంలోని నందా తండా గ్రామపంచాయతీ పరిధిలో గల నూతన జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు... రాబోయే కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లందు అశ్వరావుపేట, మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సీట్లు కేటాయించి అన్ని స్థానాల్లో బహుజనులను గెలిపించేందుకు తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ముందుకు వచ్చిందన్నారు. అణగారిన వర్గాల ప్రజలంతా ఏకతాటిపై వచ్చి ఐకమత్యంతో బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులను కార్పొరేటర్, కౌన్సిలర్ లుగా గెలిపించుకుంటేనే రాజ్యాధికారం మన చేతుల్లో ఉంటుందన్నారు. బహుజన సిద్ధాంతంతో పోరాటం చేస్తేనే బహుజనుల రాజ్యాధికారం సాధ్యమవుతుందని కట్ట సతీష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మూడ్ వీరన్న, యూత్ ప్రెసిడెంట్ గుగులోత్ పృథ్వి, సోషల్ మీడియా ఇంచార్జి కాకటి శ్రీకాంత్, మైనారీ సెల్ ప్రెసిడెంట్ కప్పల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

– జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)– క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. మంగళవారం రామవరం సాధన గ్రౌండ్ లో గెట్ టు గెదర్ లెజెండ్స్ క్రికెట్ పోటీలలో ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన యంగ్ స్టార్స్ టీమ్ కు కప్ ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆటలకు వయస్సుతో సంబంధం ఉండదని ఈ టోర్నమెంట్ ద్వారా నిరూపితమైందన్నారు ప్రతీ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా జరగడం గొప్ప విషయమన్నారు.క్రికెట్ పోటీలు నిర్వహించడం ప్రస్తుత తరుణంలో అంత ఆషామాషీ విషయం కాదని పేర్కొన్నారు.ప్రతీ పోటీల్లో గెలుపు,ఓటములు సహజమని గెలుపొందిన వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,ఓటమి చెందిన వారు మరింత సాధన చేసి భవిష్యత్తు లో గెలుపొందుటకు కృషి చేయాలన్నారు.ఫైనల్ మ్యాచ్ యంగ్ స్టార్స్ జట్టుకి,సింగరేణి లెవన్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సింగరేణి లెవెన్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 73 పరుగులు చేయగా యంగ్ స్టార్స్ లెవెన్ జట్టు 6 ఓవర్లలోనే 74 పరుగులు చేసి గెలుపొందారు.యంగ్ స్టార్ జట్టు క్రీడాకారుడు విజయ్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా ట్రోపి గెలుపొందారు.ఈకార్యక్రమంలో తోట వెంకట్,దేవర్ల రాజు,యెర్రా లింగేశ్,రాజా రమేష్,పుష్పరాజ్,కందుల నాగేశ్వరరావు,దుస్యంత్‌లి తదితరులు పాల్గొన్నారు.




## కరాటే ద్వారా బాలికల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుంది:టి లక్ష్మి నరసయ్య



– జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరాటే తరగతులు ప్రారంభం

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్–)కరాటే నేర్చుకోవడం ద్వారా బాలికల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మీ నరసయ్య తెలిపారు.మంగళవారం పాఠశాలలో బాలికలకు ఆత్మ రక్షణలో భాగంగా కరాటే తరగతులను కరాటే మాస్టర్ గత్తం శ్రీకాంత్ ప్రారంభించారు.శిక్షణా తరగతులలో ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి బాలికలకు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ బాలికల్లో మనోధైర్యం శారీరక దృఢత్వం,ఆత్మ రక్షణ కొరకు కరాటే క్లాసులు దోహదపడతాయని తెలిపారు.కరాటే ద్వారా ఏకగ్రత పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులు సూరపనేని శాంతకుమారి,నిమ్మగడ్డ ఉమా, ఉమామహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు వున్నాయి కాలవ వద్దు..



–మా భూములు కాపాడాలని రైతుల ఆవేదన..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–ఆరుగాలం కష్టపడి రూపాయి రూపాయి సంపాదించి ఏకరం రెండు ఎకరాలు భూమి సంపాదించుకున్న చిన్న సన్నకారు రైతులు లింక్ కాలువలో భూములు కోల్పోతున్నామని, రాజపురం గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నర్సాపురం (రాజపురం) గ్రామ రెవెన్యూ పరిధిలో సీతరామ కెనాల్ కు లింక్ కాలువ(11ఆర్ – ఆర్.యం 1) కాలువ రాజపురం పెద్దమ్మ చెరువు సమీపంలో మెయిన్ కెనాల్ నుండి మర్రిగూడెం వాగు వైపు గల నరేడ్ల రంగారెడ్డి పొలం వద్దకు సుమారు 30 మీటర్లు వెడల్పుతో వెళ్ళడంతో అనేక మంది రైతులు భూమి కోల్పోతున్నామని, సోమవారం వరి పొలాల్లో అధికారులు జెండాలు పాతినారు.అదేవిధంగా మరో కాలువ కూడా మద్దుకూరు చెరువు వైపు వెళు తున్న కాలువ కూడా నిలిపివేయాలని బుధవారం ఎగ్జిక్యూట్ ఇంజినీర్ అర్జున్ కి కొత్తగూడెం ఇరిగేషన్ కార్యాలయానికి రైతులు వెళ్లి వినతి పత్రం అందజేశారు.రాజపురం గ్రామంలో వరి పొలాలకు రాముడు,పెద్దమ్మ చెరువులు రెండు వున్నాయని, ఆ చెరువులు నీళ్ళతో గత 70 సంవత్సరాల నుండి గ్రామ రైతులు పంటలు పండించుకుంటున్నారు అని, అలాంటి చెరువులకు లింక్ కాలవు ఇవ్వకుండా, పంట పొలాల్లో చిన్న సన్నకారు రైతులు భూముల మధ్య నుండి అవసరం లేని లింక్ కాలువలు తీసి రైతులను భూమి లేని నిర్వాసితులుగా మార్చుతున్నారన్నారు .రెండు చెరువులు నిండా నీళ్ళు వుంటే వరి పంటకు ఎటువంటి నీటి కొరత వుండదని, ప్రభుత్వానికి ఆర్థిక భారం కూడా తగ్గుతుందని, భూ నష్ట పరిహార బారం కూడా తగ్గుతుంది అని, వెంటనే పిల్ల కాలువలు నిపివేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు బోధ కృష్ణారెడ్డి,బన్నె ఏసుబాబు,జగదీష్,కంచు ప్రసాద్,బోమ్మ కంటి అరుణ, సుబ్బారావు, సంజీవ్ రెడ్డి,కేశవరెడ్డి,నాగేశ్వరావు,రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా...ప్రధాన రహదారులు

**కనీస మరమ్మత్తులు చేయని అధికారులు**
**మేడారం జాతరతో పెరిగిన వాహనాల రద్దీ**
**ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు**

మణుగూరు ఆర్ సి ; ప్రముఖ పారిశ్రామిక ప్రాంతమైన మణుగూరు ప్రధాన రహదారులు ప్రమాదకరంగా మారాయి.మణుగూరు నుండి ఏటూరునాగారం వెళ్ళీ ప్రధాన రహదారి పూర్తిగా నాశనమైంది.కొన్ని నెలలుగా మణుగూరు,విజయ నగరం,చిక్కుడు గుంట,ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్,జానంపేట ఇలా అనేక గ్రామాల వద్ద ప్రధాన రహదారిపై ప్రయాణం చెయ్యాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. నిత్యం ఇసుక,బొగ్గు లారీలతో రద్దీగా ఉండే రహదారులను ఆర్ అండ్ బి అధికారులు అసలు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏదో తూతూమంత్రంగా గోతులలో వెట్ మిక్స్ ను వేసి చేతులు దులుపుకుంటున్నారు.ఎంతో మంది ప్రధాన రహదారి గోతులలో పడి గాయలపాలైనవారు అనేకం వున్నారు. ఇదిలావుండగా మేడారం మహాజాతరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి మణుగూరు మీదుగానే ప్రయాణం చేస్తుంటారు. దీంతో గత వారం రోజుల నుండి వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. కానీ ముందస్తు జాగ్రత్తగా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు మాత్రం ఎటువంటి మరమ్మత్తులు చేపట్టలేదు.దీంతో చిన్న చిన్న గుంతలు పెద్దవిగా తయారయ్యాయి.ప్రధాన రహదారిపై ఉన్న గుంతల వద్ద ప్రజలే సూచికలు పెట్టి వాహనదారులకు కొంత సహాయం చేస్తున్నారు.కానీ అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.







# మండల ప్రజలకు సి ఐ విజ్ఞప్తి.



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)– మేడారం జాతర ప్రారంభమైనందున ప్రారంభమైనందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ గూడా అశోక్ రెడ్డి తెలియజేశారు.జాతరను దర్శించుటకు వెళ్లే క్రమంలో దొంగతనాలు జరిగే ప్రమాదం ఉందనిదయచేసి ఎవరూ కూడా ఇంట్లో విలువైన వస్తువులు ఉంచరాదు బ్యాంకు లాకర్లో గాని సురక్షితమైన ప్రదేశంలో గానీ భద్రపరచుకోగలరు. అలాగే బయట గేటు కి తాళం వేయకుండా, తలుపు వేసిన తాళం కనిపించకుండా కర్టెన్తో కప్పి ఉంచగలరు. ఇంట్లో ఎవరూ లేరని తెలియకుండా ఉండే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోగలరని మనవి. అపరిచిత వ్యక్తుల సంచారం గురించి ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 కి కాల్ చేయాలని తెలియజేశారు.

# బండి రమిని ఆధ్వర్యంలో సిపిఐ లో 50 కుటుంబాలు చేరిక

**– పార్టీ కండవాలు కప్పి ఆహ్వానించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం**



పాల్వంచ ,సూర్య (మేజర్మ న్యూస్ )– బండి రమిని ఆధ్వర్యంలో మంగళవారం సిపిఐ లో 50 కుటుంబాలు చేరాయి .వీరికి పార్టీ కండవాలు కప్పి ఆహ్వానించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం ఆహ్వానించారు . ఈ సందర్భంగా ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ కొత్తగూడెం శాసనసభ్యులు. కూనంనేని సాంబశివరావు గారు కొత్తగూడెం నియోజకవర్గాన్ని కొట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి చేస్తున్నఅభివృద్ధిని చూసే ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐ మిత్ర పక్షాలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు సిపిఐ పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులువీసంశెట్టి పూర్ణచంద్రావు. జిల్లా సమితి సభ్యులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు విట్టి వెంకట్రావు కోరే కృష్ణ. రైతు సంఘం నాయకులు వైస్ గిరి సిపిఐ శాఖా కార్యదర్శి బాబురావు సహాయ కార్యదర్శి గణేష్. పావురాల రామ తులసి దుర్గా సావిత్రమ్మ. బోడ జ్యోతి బొంతు నాగలక్ష్మి బొంతు శారద. ముదిగొండ పిచ్చయ్య.తదితరులు పాల్గొన్నారు.

# అబ్బురపరిచిన నవభారత్ 46వ వార్షికోత్సవ సంబురాలు

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )– పట్టణ పరిధిలో ని స్థానిక నవభారత్ పబ్లిక్ పాఠశాలలో మంగళవారం 46వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ . వెంకటాచారి హెడ్ ఆఫ్ సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ హాజరయ్యారు.. .ఈ కార్యక్రమాన్ని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ వి కె ప్రసాద్ పాఠశాల యొక్క వార్షిక నివేదికను సమర్పించారు. ఈ విద్యా సంవత్సరం పాఠశాల విద్యార్థులు పాఠ్యాంశం సహా పాఠ్యాంశ కార్యక్రమాలలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలకు ఎంపిక అవడం పాఠశాల మరో మైలు రాయిని అధిగమించిందని కొనియాడారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు అత్యంతగా వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది. విజ్ఞానం వినోదాత్మకంగా సాగిన ఈ కార్యక్రమం విద్యార్థినీ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు అత్యంత ఆలోచింపజేసింది. ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన వందేమాతరం నృత్యం నా జన్మభూమి ఏ బాండ్ సో టూ నాటిక బుర్రకథ వీక్షకులకు ఆకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానోత్సవం జరిగింది. సుమారుగా 2000 మంది పాల్గొన్న ఈ కార్యక్రమం విద్యార్థులు కేరింతలు తల్లిదండ్రుల కరతాల ధ్వనులతో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో నవ లిమిటెడ్ వైస్ చైర్మన్ శరత్ బాబు , పాఠశాల కరెస్పాండెన్సీ సంతోష్ ,నవభారత్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు జ్యోతి, పాఠశాల ఇంచార్జి లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గిరిజన భవన్ లో జరిగిన సి ఎస్ ఆర్ సమ్మిట్ కార్యక్రమం







భద్రాచలం ,సూర్య (మేజర్ న్యూస్ )- వివిధ విధాలుగా వివిధ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధితో పాటు, అభివృద్ధి పనులకు మేము సైతం అంటూ, ముందు వరుసలో ఉంటామంటూ సి ఎస్ ఆర్ అధిపతులు, 27 కంపెనీలు భద్రాచలంలో గిరిజన భవన్ లో జరిగిన సి ఎస్ ఆర్ సమ్మిట్ స్టాళ్లను సందర్శించాయి. ఈ కార్యక్రమానికి భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారిరాహుల్ ,అదనపుకలెక్టర్ పాల్గొన్నారు విద్యాశాఖ ,ఆరోగ్యశాఖ, వ్యవసాయ శాఖ , తదితర శాఖల స్టాళ్లను కంపెనీ అధిపతులు జిల్లా కలెక్టర్ తో పరిశీలించారు ముందుగా కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల ఆచార్యులు ఏర్పాటుచేసిన దీప జ్యోతి కార్యక్రమం అనంతరం కలెక్టర్ ,ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ అన్ని స్టాళ్లను పరిశీలించారు శ్రీ సరస్వతీ విద్యాపీఠం విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవరావు శ్రీ సరస్వతీ శిశు మందిరాల ,శ్రీ రామకృష్ణ విద్యాలయాల వివేకనంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ కు ప్రాతినిధ్య వహించారు. ఈ సందర్భంగా విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ సర్వప్రాణి సేవ మాధవసేవనే అని కంపెనీల అధిపతులైన సంస్కర్తలకు తెలిపారు కంపెనీల అధిపతులు మాట్లాడుతూ అవసరమైన వారికి సహాయం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు అవసరమైన చోట సహాయం చేయడానికి దీక్ష తీసుకున్న సిఎస్ఆర్ అధిపతులను వాసుదేవ రావు అభినందించారు జిల్లా కలెక్టర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆచార్యులను భద్రాచలంలో గోదావరి వద్ద ప్రతి వారం జరిగే దీపోత్సవ కార్యక్రమానికి పాఠశాల పిల్లలతో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం విభాగ్ లోని కొత్తగూడెం ,పాల్వంచ ,భద్రాచలం, ములకలపల్లి,బూర్గంపాడు ఖమ్మం పాఠశాలల ప్రధానాచార్యులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల విడుదలకు కృషి చేస్తా

- ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నిస్తాను.

- పి ఆర్ టి యు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి



కొత్తగూడెం సింగరేణి, సూర్య ( మేజర్ న్యూస్ )= ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల విడుదల కోసం కృషి చేస్తూనే ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తానని పిఆర్టియు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొత్తగూడెంలోని పి ఆర్ టి యు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డి.వెంకటేశ్వరరావు (డీవీ) నాయకత్వంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవి నిర్వహణలో పి ఆర్ టి యు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర రావు, రత్నాకర్ రావు లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం ముఖ్య నాయకులు ప్రాథమిక సభ్యులు పాల్గొని వివిధ ఉపాధ్యాయ సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా టి ఆర్ టి యు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విడుదలకు, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వంతో మాట్లాడి సాధించే దిశగా ప్రయత్నిస్తానన్నారు. అదేవిధంగా ఐ టి డి ఏ లో పని చేస్తున్న మహిళ సి ఆర్ టి లకు మెటర్నిటీ లీవ్ ఇప్పించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలియజేశారు. అదేవిధంగా ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు డి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావిస్తూ పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులకు వారికి రావలసిన బకాయిలను వెంటనే అందించాలని, అలాగే ఐటీడీఏ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి రవి మాట్లాడుతూ జిల్లాలోని వివిధ పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలను, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు .

## సమ్మెను విజయవంతం చేయాలి.

### - సింగరేణి యాజమాన్యం సహకరించాలి.

### - సింగరేణి జిఎం పర్సనల్ కు సమ్మె నోటీసు ఇచ్చిన సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు

కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )- సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేడు జిఎం పర్సనల్ కవిత నాయుడు గారికి సమ్మె నోటీసు అందజేయడం జరిగింది ఫిబ్రవరి 12 దేశభక్త సమ్మె సమ్మె లో సింగరేణి కాంట్రాక్టు కార్మిక కార్మికులందరూ పాల్గొనలు ఉన్నారని అధికారులకు తెలిపారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలలో భాగంగ దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం ఒక్కతాటిపైకి వచ్చి ఫిబ్రవరి 12న సమ్మెను తలపెట్టాలని పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా నాలుగు లేబర్ కోట్లు అమలు అయితే సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సింగరేణి యాజమాన్యానికి చాలా నష్టాలు కలుగుతాయని వారు తెలిపారు ఇప్పటికే పని భారం ఎక్కువై కనీస వేతన అమలు చేయలేని పరిస్థితి సింగరేణి యాజమాన్యానికి ఉందన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు అమలైథె సింగరేణి యాజమాన్యం నష్టాల్లో నడిచే అవకాశం ఉందన్నారు. సింగరేణి యాజమాన్యం లాభాలు నడవాలంటే కార్మికుల కష్టాలు తీరాలంటే లేబర్ కోడ్లను ఐక్యంగా తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు ప్రతి కార్మికుడు ఫిబ్రవరి 12 జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నేతలు సభ్యులు భూక్యా రమేష్ , మల్లెల రామనాథం ,భాష బోయిన రవికుమార్, మాతంగి రాజేష్ పాల్గొన్నారు.

## మేడారానికి ప్రత్యేక బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)- ;మణుగూరు నుండి మేడారం మహాజాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఆర్టీసీ సంస్థ మణుగూరు వాసవీ సురక్ష బస్టాండ్ నుండి చేసిన స్పెషల్ బస్సులను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక బస్సు సర్వీసులను మంగళవారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జాతరకు వెళ్లే భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.భక్తులు ఈ ప్రత్యేక బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యామ్ సుందర్,ఏ ఎం ఎఫ్ విజయ, ఆఫీస్ సూపరింటెండెంట్ సురేందర్, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, కట్టు మల్లారం సర్పంచ్ జగిడి ప్రసాద్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, 14వ టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి , 12వ టైర్ సెక్రెటరీ సురేందర్ రెడ్డి, భోగినేని వరలక్ష్మి, సీనియర్ నాయకులు పోలమూరు రాజు, రామ్ రెడ్డి, జీవి, ఎస్. గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.